



# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 249 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 12 అక్టోబర్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 249 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 12 SATURDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00





## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 11 : విజయదశమి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి శుభాకాంక్షలు తెలిపారు. చెడు మీద మంచి విజయం సాధించినట్లుగానే అన్నింటిలోనూ ప్రజలు విజయాల వైపు నడవాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో శుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు.

## జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్పీ తుషార్ డూడి

రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 11 : దసరా పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాల వద్ద జరిగే వేడుకల వద్ద ప్రజలు అపరమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. శుక్రవారం అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా బాపట్ల జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయాలకు చిహ్నామైన ఈ విజయదశమి అన్ని రంగాల వారికి విజయం చేకూరాలని, సుఖసంతోషాలతో విజయదశమి పర్వదినాన్ని జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీస్ లతో పటిష్ట బందోబస్తు ఏర్పటు చేశామన్నారు. దసరా ఉత్సవాలు జరిగే దేవాలయాలు, నవరాత్రి ఉత్సవాలు జరిగే అమ్మవారి ఆలయాలు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకొని ఆ ప్రదేశాల పై నిఘా ఉంచి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.



## వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు అస్వస్థత.. జీజీహెచ్‌కు తరలింపు



గుంటూరు: జైలులో ఉన్న వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేశ్ అస్వస్థతకు గురయ్యారు. భుజం, ఛాతీలో నొప్పి వస్తున్నట్లు చెప్పడంతో జైలు అధికారులు ఆయన్ను గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.అక్కడ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అరెస్ట్ చేసే సమయంలోనే భుజం నొప్పి ఉన్నట్లు జైలు అధికారులకు సురేశ్ తెలిపారు.వైకాపా అధికారంలో ఉండగా చంద్రబాబు ఇంటిపై దాడి, మరియమ్మ అనే మహిళ హత్య కేసులో నందిగం సురేశ్ నిందితుడిగా ఉన్నారు. న్యాయస్థానం రిమాండ్ విధించడంతో గుంటూ రు జైలుకు ఆయన్ను తరలించిన విషయం తెలిసిందే. అక్కడ శుక్రవారం అస్వస్థతకు గురవడంతో పూర్తిస్థాయి వైద్యపరీక్షల నిమిత్తం జీజీహెచ్‌కు తీసుకెళ్లారు.

## చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌పై యాక్షన్ అనివార్యం: మంత్రి నారా లోకేశ



మంగళగిరి: గతంలో వరదలొస్తే జగన్ తాడేపల్లి ప్యాలెస్ నుంచి అడుగు కూడా బయటపెట్టలేదని.. కానీ ఇప్పుడు వరద సాయంపై వైకాపా దుష్ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు.ప్రభుత్వంపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళగిరి పరిధిలోని కొలనుకొండలో కియా షోరూమ్ ప్రారంభించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు."పరదాలు కట్టుకునే అలవాటు మాకు లేదు. ప్రభుత్వంపై ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. తప్పుడు ప్రచారం చేసేవాళ్లపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. దీనిలో ఎలాంటి సందేహం అవసరం లేదు. రెడ్‌బుక్‌లో పేరుందని వైకాపా నేతలు భయపడుతున్నారు. భూకబ్జాలు చేసిన వారు, చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌పై యాక్షన్ అనివార్యం. చర్యలు తీసుకుంటామని పాదయాత్ర సమయంలో ఊరూరా చెప్పాను.. వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు.రాయలసీమలో తయారీ రంగ పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో సేవల రంగానికి చెందిన సంస్థలు తీసుకొస్తాం. గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్ ఏర్పాటు చేస్తాం. రాజధాని ప్రాంతం ఉన్న ఉమ్మడి కృష్ణా, గుం టూరు జిల్లాలకు అనేక పెట్టుబడులు వస్తాయి. పాలన ఒకే చోట ఉండాలి.. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాల న్నది మా ప్రభుత్వ సిద్ధాంతం. జగన్ జిల్లాల పర్యటనకు వెళ్తే చట్ట ప్రకారం అనుమతులు ఇస్తాం.. శాంతిభద్రతలు ఉల్లంఘిస్తే మాత్రం కఠిన చర్యలుంటాయి. తెదేపా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం. మరో జాబితా విడుదల చేయాల్సి ఉంది. పార్టీకి సేవ చేసిన నేతల పనితీరుపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటాం" అని లోకేశ్ అన్నారు.

## రైతు బజార్లలో నాణ్యతలేని సరకులు విక్రయిస్తే చర్యలు



విజయవాడ: ప్రజలకు విక్రయించే సరకుల నాణ్యత, ధరలపై విజయవాడలోని రెండు రైతు బజార్లను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురునానక్ కాలనీ, పంటకాలువ రోడ్డులో ఉన్న రైతు బజార్లను ఆయన పరిశీలించారు.వంటనూనెలు, ఉల్లి, టమాటా విక్రయాలపై వినియోగదారుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. పామాయిల్ లీటరు రూ.110కి, సన్ ఫ్లవర్ ఆయిల్ రూ.124కి విక్రయించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతు బజార్లలోని దుకాణాల వద్ద ధరలు సూచించే బోర్డులు అప్పటికప్పుడు వెంటనే ఏర్పాటు చేయించారు. ప్రజలకు విక్రయించే ఉల్లి, టామాటా నాణ్యతనూ పరిశీలించారు. నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోమని మంత్రి హెచ్చరించారు.

## రంగులు, బొమ్మలతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు



అమరావతి: వంద రోజుల పాలనలో ఇబ్బందు లున్నా సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఏపీ సచివాలయం నాలుగో బ్లాక్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వ ఉద్యోగుల సత్తా చాటేలా ఒకే రోజులో 60 లక్షలకు పైగా పింఛన్లను పంపిణీ చేయించిన ఘనత చంద్రబాబుదే అని తెలిపారు. గత ప్రభుత్వం అన్నింటి పైనా రంగులు, బొమ్మలు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల సొమ్మును జాగ్రత్తగా కాపాడుతోందని చెప్పారు.' 'రాష్ట్రంలో పరిశ్రమలు తీసుకువచ్చి లక్షల మందికి ఉపాధి కల్పించే ప్రయత్నం జరుగుతోంది. పెట్టుబడిదా రులు రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. గత ప్రభుత్వం మేనిఫెస్టో పేరిట దోపిడీ చేసింది. రూ.10.50 లక్షల కోట్ల అప్పులు చేసింది. అవినీతిని కూడా వ్యవస్థీకృతం చేసిన ఘనత వైకాపాది. లబ్ధిదారులకు ఇచ్చే రూ.2.5 లక్షల గృహ నిర్మాణ వ్యయాన్ని రూ.1.80 లక్షలకు తగ్గించింది కూడా ఆ పార్టీనే. రాష్ట్రంలో అందరికీ ఇళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తోంది. సాక్షి పత్రిక కొనుగోలు కోసం గత ప్రభుత్వం నిధులు ఇవ్వడంపై విచారణ జరుగుతోంది. ప్రకటనలు ఒకే పత్రికకు ఇచ్చిన అంశంపై కూడా విచారణ చేస్తున్నాం" అని కొలుసు పార్థసారథి తెలిపారు.



రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## అక్షరాలా భారత రత్నమే!

నిదానంగా కదులుతూ... ముక్కుసూటిగా మాట్లాడుతూ... విలువలను ఎత్తిపడుతూ కూడా అన్యులకు అసాధ్యమైన సమున్నత శిఖరాలను చేరుకోవచ్చని ఆరు దశాబ్దాల తన ఆచరణతో దేశానికి చాటిచెప్పిన దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా బుధవారం రాత్రి కన్నుమూశారు. ఆయన అక్షరాలా రత్నం. సార్ధక నామధేయుడు. చెదరని వినమ్రత, సడలని దృఢ సంకల్పం, లక్ష్యసాధనకు ఎంత దూరమైనా వెళ్లే లక్షణం... విశాల టాటా సామ్రాజ్యంలో ఆయనను విలక్షణ వ్యక్తిగా నిల బెట్టాయి. కనుకనే మూడు దశాబ్దాల పాటు ఆ సామ్రాజ్యానికి ఆయన అక్షరాలా చక్రవర్తిగానే వ్యవహరించారు. నిజమే... ఆయన 1962లో సాధారణ ఉద్యోగిగా చేరిననాటికే దేశంలో అదొక అత్యున్నత శ్రేణి సంస్థ కావొచ్చుగాక. పైగా సంస్థ సారథులకు ఆయన అతి దగ్గరివాడు, బంధు వర్గంలో ఒకడు కూడా! కానీ ఆయన ఎదుగుదలకు తోడ్పడినవి అవి కాదు. ఆయన అంకితభావం, దీక్షాదక్షతలు, నిరంతర తపన ఆయనను అంచెలంచెలుగా పైపైకి చేర్చాయి. పేరుకు ఒక సంఘటిత సంస్థే అయినా, అప్పటికే లక్షలమంది సిబ్బందికి చల్లని నీడనిచ్చే కల్పవృక్షంగా పేరుతెచ్చుకున్నా... టాటాల సామ్రాజ్యం విభిన్న సంస్థల సమాహారం మాత్రమే! అందులో సమష్టితత్వం, దిశ, దశా నిర్దేశించే ఉమ్మడి తాత్విక భూమిక శూన్యం. జమ్‌షెడ్జీ టాటా, జేఆర్‌డీ టాటా వంటివారు నేతృత్వం వహించిన ఆ సంస్థలో నాయకత్వ స్థానం దక్కాలంటే అడుగడుగునా అవరోధాలు తప్పలేదు. నెత్తురు చిందకపోవచ్చు... గాయాల జాడ లేకపోవచ్చు, కానీ రోమన్ సామ్రాజ్యకాలం నాటి కలోసియంలను తలపించే బోర్డు రూంలో తన ఆలోచనలనూ, తన భావనలనూ బలంగా వినిపించి ప్రత్యర్థుల వాదనలను పూర్వపక్షం చేయటం మాటలు కాదు. తన ప్రతి పలుకూ, ప్రతి వివరణా నిశితంగా గమనించే, ప్రశ్నించే ఆ బోర్డు రూంలో గెలవటం సాధారణం కానే కాదు. కానీ రతన్ అవన్నీ అవలీలగా చేయగలిగారు. నిష్క్రమిస్తున్న చైర్మన్‌జేఆర్‌డీ టాటా ఆశీర్వాదం పుష్కలంగా ఉన్నా అప్పటికే భిన్న సంస్థలకు సారథులైనవారు సామాన్యులు కాదు. అప్పటికింకా టిస్కోగానే ఉన్న టాటా స్టీల్‌కు రూసీ మోదీ సారథి. పారిశ్రామిక రంగంలో ఆయన మోత మోగిస్తున్నాడు. జమ్‌షెడ్‌పూర్‌లో కొలువుదీరిన ఆ సంస్థకాయన మకుటంలేని మహారాజు. అజిత్ కేర్కర్ ఇండియన్ హోటల్స్‌లో తనదైన ముద్ర వేసుకున్నాడు. దర్బారీ సేల్ టాటా కెమికల్స్‌లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. వీళ్లెవరూ రతన్ టాటాను సీరియస్‌గా తీసుకోలేదు. అతన్ని అవలీలగా అధిగమించవచ్చునుకున్నారు. రతన్ తన పేరులో చివరున్నరెండక్షరాల పుణ్యమా అని ఇంత దూరం వచ్చాడు తప్ప 'సరుకు' లేదనుకున్నారు. ఆయన రాకపై ఆలోచించటం సమయాన్ని వృథా చేసుకోవడమే అనుకున్నారు. కానీ రతన్ పరిశీలనాశక్తి అమోఘ మైనది, అనితర సాధ్యమైనది. ఈ మహాసామ్రాజ్యంలో ఏం జరుగుతున్నదో, లోపాలేమిటో అచిర కాలంలోనే పసిగట్టాడు. తళుకుబెళుకులకు తక్కువేం లేదు. మదుపుపరులకు ఎప్పటికప్పుడు లాభాల పంటా పండుతోంది. కానీ అట్టడుగున అవాంఛనీయమైన పోకడలు కనబడుతున్నాయి. వాటిని చక్కదిద్దితేసంస్థను మరిన్ని రెట్లు పెంచి ఘనతరమైనదిగా తీర్చిదిద్దటం అసాధ్యమేమీ కాదని ఆయన నిర్ణయించుకున్నాడు. 1991 నాటికే దేశంలో అడుగుపెట్టిన ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో పాత పద్ధతిలోనే టిస్కోను కొనసాగిస్తే త్వరలోనే అది గ్రూపు చేజారటం ఖాయమన్న నిర్ణయానికొచ్చాడు. జేఆర్‌డీ మంచితనమో, గమనించలేని తత్వమో గానీ... టాటా స్టీల్‌లో అప్పటికి టాటాలకున్న ప్రమోటర్ వాటా కేవలం అయిదు శాతం మాత్రమే. ఇదే కొనసాగితే ఏదోనాటికి అది ఎవరి చేతుల్లోకైనా పోవచ్చని రతన్ గ్రహించారు. అదొక్కటే కాదు... గ్రూపు సంస్థల్లో ఏ ఒక్కటీ చేజారకుండా ప్రమోటర్ వాటాను గణనీయంగా పెంచారు. సొంత సంస్థలను పదిలపరచుకోవటమే కాదు, ఖండాంతర ఆంగ్లో–డచ్ స్టీల్ సంస్థ కోరస్‌ను వశపరుచుకున్నారు. ఒకప్పుడు తనకు అవరోధంగా నిలిచిన అమెరికన్ దిగ్గజ సంస్థ ఫోర్డ్ నుంచి జాగ్వార్ ల్యాండ్‌రోవర్‌ను టాటాల తీరానికి చేర్చారు. వర్తమానంలో పారిశ్రామికవేత్తల ఎదుగుదల ఎలా సాధ్యమవుతున్నదో బాహాటంగానే కనబడుతోంది. కానీ రతన్ టాటా ఇందుకు భిన్నం. టాటా సంస్థలపై మచ్చపడకుండా, వక్రమార్గాల జోలికిపోకుండా నిదానంగా తన ప్రస్థానం సాగించారు. ఆయన పట్టిందల్లా బంగారమేనని చెప్పడానికి లేదు. కోరస్ టేకోవర్ అయినా, నానో కారు ఉత్పత్తి ఉబలాటమైనా, టాటా గ్రూప్ సంస్థల చైర్మన్‌గా సైరస్ మిస్త్రీ ఆగమన, నిష్క్రమణల్లో అయినా రతన్ వైఫల్యాలు స్పష్టంగా కనబడతాయి. అందుకాయన విమర్శలను ఎదుర్కొనక తప్పలేదు. అలాగే టాటా స్టీల్‌ను దాదాపు 1,200 కోట్ల డాలర్ల విలువైన సంస్థగా తీర్చిదిద్దినప్పుడూ, దేశీయ విద్యుత్ ఆధారిత వాహన రంగంలో టాటా మోటార్స్‌ను మార్కెట్ లీడర్‌గా ముందుకు ఉరికించినప్పుడూ ఆయన గర్వం తలకెక్కించుకోలేదు. ఇవాళ్టి రోజున బహుళజాతి సంస్థల సమాహారంగా ఖండాంతరాల్లో వెలుగు లీనుతున్న టాటా గ్రూప్ నిరుటి రెవెన్యూ 16,500 కోట్ల డాలర్లు. ఆయన వ్యక్తిగత ఆదాయమే కొన్ని వందల కోట్లు. అయినా చివరి వరకూ అతి సాధారణ జీవితం గడిపి, అసహాయులకు అండదండలందించి జీవితాన్ని ధన్యం చేసుకున్న రతన్‌కు కొందరు కోరుకుంటున్నట్టు 'భారతరత్న' ప్రకటిస్తే అది ఆ అత్యున్నత పురస్కారానికి మరింత వన్నె తెస్తుంది.

# ఆలపాటిదే గెలుపు ధ్యేయంతో కూటమి నేతలు పనిచేయాలి.. వేగేశన



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) అక్టోబర్ 11 : త్వరలో జరిగే ఉమ్మడి గుంటూరు మరియు కృష్ణ జిల్లా ల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల లో ఎన్డీయే కూటమి బలపరిచిన మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ యొక్క గెలుపే ధ్యేయంగా పని చేయాలి అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. శుక్రవారం బాపట్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉన్నత విద్య వంతులు అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గా పోటీలో దించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి ఏయస్ రామకృష్ణ, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబు , రాష్ట్ర కమిటీ నాయకులు తాతా జయ ప్రకాష్ నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నారాయణ జనసేన నాయకురాలు తులసి కుమారి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తానికొండదయా బాబు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దసరా ను పురస్కరించుకొని ప్రత్యేక కౌంటర్ ద్వారా వంట నూనెలు పంపిణీ



ప్రత్యేక కౌంటర్ ద్వారా వంట నూనెలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ బి వెంకట స్వామి

రాయల్ జర్నలిజం (కాకుమాను): గౌరవ ముఖ్యమంత్రివర్యుల అదేశముల మేరకు, గౌరవ పౌరసరఫరాల మంత్రివర్యులు, పౌరసరఫరాల ఉన్నతాధికారులు వంటనూనెల వ్యాపారస్తులతో విస్తృత చర్చలు జరిపి వినియోగదారుల సౌకర్యార్థం ఈ క్రింది విధముగా ధరలు నిర్ణయించినారు. తక్కువ ధరకే

పామాయిల్. 110/– లీటరు ప్యాకెట్ (850 గ్రాములు)

సన్ ఫ్లవర్ ఆయిల్. 124/– లీటరు (910 గ్రాములు)

ఒక్కో రేషన్ కార్డుదారునికి 3 పాకెట్స్ పామ్ ఆయిల్ మరియు 1ప్యాకెట్ సన్ ఫ్లవర్ ఆయిల్ ఇవ్వటానికి నిర్ణయించినట్లు మండల తహసిల్దార్ బి వెంకటస్వామి శుక్రవారం కాకుమాను మండలం కేంద్రం లో వంట నూనె లను కాకుమాను సెంటరులో ఉన్న స్పెషల్ కౌంటర్ ద్వారా అమ్మటం ప్రారబించటం జరిగింది. సదరు ఈ కార్యక్రమమునకు మండల తహశీల్దార్ తో స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరు కావడం జరిగినది.

# మేము ఏ అధికారికీ లంచాలు ఇవ్వటం లేదు: జిల్లా రేషన్ డీలర్ల సంఘం



రాయల్ జర్నలిజం (బాపట్ల) అక్టోబర్ 11 : రేషన్ షాప్ డీలర్లనుండి ఓ అధికారి ముక్కు పిండి మామూళ్ళు వాసులు చేస్తున్నాడు అంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని రేషన్ షాపు డీలర్లు ఖండించారు. శుక్రవారం స్థానిక కోన కళా క్షేత్ర ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో బాపట్ల జిల్లా అధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేడు ఓ దినపత్రికలో డీలర్లను పీల్చుకుతింటున్న సి.ఎస్. డి.టీ ఓంకారాన్ని అని ప్రచరించిన వార్తను చదివిన అనంతరం తమకు మనసు బాధ కలిగినదని, ఆ వార్తను మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, మా డీలర్లు ఇప్పుడు ఉన్న వ్యవస్థలో చాలీచాలని ఆదాయంతో నానా ఇబ్బందులు పడుతున్నాము, కుటుంబాలను పోషించుకోవడం కూడా చాలా కష్టంగాఉన్నదని, మేము ఎవరికీ, ఏ అధికారికి మామూలు ఇవ్వడం లేదని, మమ్మల్ని ఎవరూ కూడా లంచం అడగడం లేదని తెలిపారు. ఈ సమావేశంలో బాపట్ల బాపట్ల పట్టణ అధ్యక్షులు. కె. రమేష్, సెక్రెటరీ. సి.హెచ్ ఆంజనేయులు, జి. దుర్గ, జిల్లా ముఖ్య సలహాదారులు. జి. వెంకటేశ్వర్లు, బాపట్ల రూరల్ ప్రెసిడెంట్. రామకోటేశ్వరరావు, సురేష్, పిట్టల వాని పాలెం ప్రెసిడెంట్. బాబి, వాలి ఆదినారాయణ, కర్లపాలెం మండలం. పరమానంద కుమార్, బి.వి సుబ్బయ్య, భర్తిపూడి రమేష్, నియోజకవర్గ డీలర్లు పాల్గొన్నారు.

# శ్రీ బాబా వారికి అన్నాభిషేకం

భట్టిప్రోలు, అక్టోబర్ 11 (రాయల్ జర్నలిజం ) భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం నందు 106వ ఆరాధనో త్సవాల సందర్భంగా 9వ రోజు అయిన శుక్రవారం శ్రీ బాబా వారికి అన్నాభిషేకం చేయడం జరిగింది.

# శ్రీ బాలా త్రిపుర సుందరి దేవాలయంలో సువాసిని పూజలు



భట్టిప్రోలు, అక్టోబర్ 11 (రాయల్ జర్నలిజం) మండల కేంద్రమైన భట్టిప్రోలు హేమ విటలేశ్వర స్వామి వారి దేవస్థానం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజైన శుక్రవారం సువాసినీ పూజలు నిర్వహించినట్లుసమాజ వ్యవస్థాపకులు, నిర్వాహకులు అల్లం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆశ్వయుజ పాడ్యమి నుండి జరుగుచున్న శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది మంది దీక్షాపరులైన మహిళలకు సువాసినీ పూజను బాలాత్రిపుర సుందరీ మహిళా సమాజం,గాయత్రీ పరివార్ సభ్యులు సంయుక్తంగా నిర్వహించారన్నారు. కేవీ.రామారావు పర్యవేక్షణలో ఇరు సమాజ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. నవరాత్రులలో లలితా దేవి(దుర్గాదేవి)ని భక్తి తో పూజిస్తే



అనేక సమస్యలు తొలగిపోతాయని, ఆందోళనలు దూరమవుతాయన్నారు. మనసులోవున్న అహంకారం, దుర్గుణాలు,చెడు ఆలోచనలు,ఒకరికి కీడు తలపెట్టాలన్న తలంపులు తొలగిపోయి మనసు నిర్మలమవుతుందని వెంకటేశ్వరరావు తెలిపారు. జన్మ సార్థకం అవుతుందన్నారు. దేవీ అనుగ్రహం ప్రతి వారికి కలగాలనే ఉద్దేశంతో ప్రతిరోజూ నవరాత్రుల సందర్భంగా ఉదయం గాయత్రీ హోమం నిర్వహణ జరుగుతన్నదన్నారు. శనివారం సాయంత్రం గం. 7–00 లకు శమీ పూజ నిర్వహిస్తున్నట్లు అల్లం వేంకటేశ్వర రావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

- రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలి
- రాష్ట్రానికి ఇక అన్ని మంచి రోజులే
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు,అక్టోబర్ 11 ( రాయల్ జర్నలిజం) ప్రజలం దరికీ పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించిన విజయోత్సవమే ఈ దసరా అన్నారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని పేర్కొన్నారు. జగన్మాత ఆశీస్సులతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులు,సిరి సంపద లతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా, భవిష్యత్తులో దేశానికి తలమా నకంగా నిలుస్తుందన్నారు. గత పాలనలో రాష్ట్రం అధో గతిపాలైందని, ప్రస్తుతం అన్ని శాఖలు ప్రణాళికాబ ద్ధంగా విజన్ తో ముందుకు సాగుతున్నా యన్నారు. దసరా అందరి జీవితాల్లో మార్పు తీసుకురావాలని,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిత్యం విజయాలతో అగ్ర భాగాన నిలవాలన్నారు.

# అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు 10 కేజీల బియ్యం పంపిణీ



కర్లపాలెం, అక్టోబర్ 11 ( రాయల్ జర్నలిజం) అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ అధ్యక్షులు గ్రామ ఉప సర్పంచ్ పటాన్ అహ్మద్ భాషా తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత కర్లపాలెం లో ని నిరుపేద మహిళలకు 10 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ భాష మాట్లా డుతూ పేదలకు ప్రతి శుక్రవారం బి య్యం,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష ,ఉప్పలపాటి వెంకటేశ్వర రాజు ,షేక్ ఇబ్రహీం, బహదూర్ భాష , షేక్ హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇక సహించేది లేదు

## చంద్రబాబు సీరియస్ వార్నింగ్..!

అమరావతి:ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఎవరి పనికి వారు పరిమితం కావాలని తేల్చి చెప్పారు. వాస్తవ పరిస్థితులు తమకు తెలియకుండా ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం అంతా బాగుందనే తప్పుడు సమాచారం ఇచ్చినా సహించనని సీఎం తేల్చేసారు. అత్సుత్సాహం పనికి రాదని స్పష్టం చేసారు. పరిధి దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కీలక ఆదేశాలు ఇచ్చారు. ఈ మధ్య కాలంలో కొందరు ప్రభుత్వ అధికారుల పని తీరు పైన వస్తున్న విమర్శల పైన చంద్రబాబు స్పందించారు. అధికారులు అత్యుత్సాహంతో తమ పరిధి దాటి రాజకీయ స్టేట్మెంట్లు ఇవ్వకుండా కట్టడి చేయాలని సీఎస్ కు సూచించారు. అధికారులు మీడియా ముందు పరిపాలన సంబంధిత అంశాలు మాత్రమే మాట్లాడాలని, రాజకీయ అంశాలు నాయకులు చూసుకుంటారని వ్యాఖ్యానించారు. విశాఖ ఇసుక వ్యవహారంలో అధికారులు వాస్తవాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేయటం పైన చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. కొద్ది రోజుల క్రితం అనంతపురంలో రాముల వారి రథం తగలబడిన ఘటనలో అక్కడ ఎస్పీ చేసిన ప్రకటన చంద్రబాబుకు



ఫిర్యాదులు అందాయి. అదే విధంగా విజయవాడ వరదల సమయం లో కొందరు అధికారులు అత్యుత్సాహం తో చేసిన ప్రకటనలు ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించాయని మంత్రి లోకేష్ ముఖ్యమంత్రికి వివరించినట్లు సమాచారం. తాజా మంత్రివర్గ సమావేశానికి ప్రారంభం వేళ ఈ పరిణామం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇతర మంత్రులు ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం చేసారు. దీంతో.. ముఖ్యమంత్రి వెంటనే సీఎస్ కు ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అధికారులు పరిధి దాటి వ్యవహరిస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. మద్యం టెండర్ల అంశంలోనూ చంద్రబాబు సీరియస్ అయ్యారు. టెండర్లలో ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరిక చేసారు. మద్యం టెండర్లలో కూటమి నేతల జోక్యం పైన మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. ఆ తరువాత సీఎంఓ స్పందించి నేతలెవరూ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవద్దని స్పష్టత ఇచ్చింది. ఆ తరువాత రెండు రోజుల మద్యం దరఖాస్తులకు సమయం పొడిగించారు.

# 'జియో ఫైనాన్స్' యాప్‌ను లాంచ్ చేసిన రిలయన్స్




అమరావతి : రిలయన్స్‌కు చెందిన ఆర్థికసేవల విభాగం జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ బీమా రంగంలో అడుగుపెట్టింది. 'జియో ఫైనాన్స్' పేరిట యాప్‌ను ప్రవేశపెట్టినట్లు శుక్రవారం ప్రకటించింది. గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ ద్వారా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మై జియోలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని కంపెనీ తెలిపింది.

**రతన్ టాటా చెప్పిన ఆర్థిక సూత్రాలు...**

యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్), డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా 'జియో ఫైనాన్స్' బీటా/ పైలట్ వెర్షన్ యాప్‌ను ఈ ఏడాది మే 30నే లాంచ్ చేసింది. వినియోగదారుల నుంచి సూచనలు, సలహాల మేరకు నేడు పూర్తిస్థాయి యాప్‌ను అందరికీ అందుబాటులోకి తెచ్చినట్లు కంపెనీ స్టాక్‌ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. కేవలం 5 నిమిషాల్లో ఈ డిజిట్ సేవింగ్ ఖాతా తెరవచ్చని కంపెనీ తెలిపింది. బయోమెట్రిక్, ఫిజికల్ డెబిట్ కార్డ్‌తో సురక్షితమైన బ్యాంకు ఖాతాను పొందొచ్చని సంస్థ అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ యాప్‌తో డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ లావాదేవీలు, బిల్లుల చెల్లింపు, బీమా సలహాదారు వంటి సేవలు పొందొచ్చని జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ తెలిపింది. మొబైల్ రీఛార్జ్, క్రెడిట్ కార్డు బిల్లులను చెల్లించే సదుపాయం కూడా ఉంటుందని ప్రకటించింది. జియో ఫైనాన్స్ యాప్ వినియోగదారులు వివిధ బ్యాంకు ఖాతాల్లో హెూల్డింగ్స్, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు వీక్షించే అవకాశం కూడా కల్పిస్తోంది. అంతేకాదు 24 బీమా ప్లాన్‌లను అందిస్తుంది.

**జీరో ప్లాట్‌ఫామ్ ఫీ**

జియో యాప్‌లో ఉన్న డేటా ప్రకారం.. మొబైల్ రీఛార్జ్‌లపై ఇప్పటికే యూపీఐ ప్లాట్‌ఫామ్‌లు ప్లాట్‌ఫామ్ ఫీజు వసూలుచేస్తున్నాయి. అయితే జియో ఫైనాన్స్ యాప్ ద్వారా చేసే రీఛార్జ్‌లపై ఎలాంటి ఫీ ఉండబోదు. సులువుగా సేవింగ్ ఖాతా తెరవవచ్చు. యూపీఐ లావాదేవీలపై ఆకర్షించే రివార్డు పాయింట్లు ఇవ్వనుంది. మ్యూచువల్ ఫండ్లపై రుణం తీసుకోవచ్చు. సులువగా చాట్ చేసి లోన్ అప్రూవల్ పొందొచ్చు. మరో సదుపాయం ఏంటంటే జియో ఫైనాన్స్ అందించే సదుపాయాల్ని ఏ సిమ్‌కార్డ్ సాయంతో నైనా పొందొచ్చు.

# రాబందులు చనిపోతే.. మనిషి పరిస్థితి అంతే!

అమరావతి : ఈ మధ్యకాలంలో మీరు రాబందులను చూశారా? కచ్చింతంగా చూసి ఉండరు. ఎందుకంటే. దేశంలో సుమారు 98 శాతం అంతరించిపోయాయి. ఈ కారణంగా 2000 నుంచి 2005 మధ్య కాలంలో ఏడాది లక్ష మందికిపైగా జనాలు కొన్ని వైరస్ ఇన్ఫెక్షన్లతో చనిపోయారని నివేదికలు చెప్తున్నాయి. వినడానికి షాకింగ్ గా ఉన్నా ముమ్మాటికీ నిజం. రాబందులు అంతరించి పోతే మనుషులు ఎందుకు చనిపోతున్నారు? కలేబరాలను పీక్కుతినే ఈ పక్షులు మనల్ని ఇన్ఫెక్షన్ల నుంచి ఎలా కాపాడుతాయి? అనే విషయాలు తెలియాలంటే ఈ స్టోరీ పూర్తిగా చదవాల్సిందే..రాబందులు స్కావెంజర్లుగా పని చేస్తుంటాయి. చనిపోయిన జంతువులను తింటాయి. అంటే, చనిపోయిన జంతువుల శరీరంలోని బ్యాక్టీరియాలు, పాథోజెన్లు వ్యాపించకుండా అడ్డుకుంటాయి. ఒకవేళ రాబందులు లేకపోయే చనిపోయిన జంతు కళేబరాలు కుళ్లి, వ్యాధుల వ్యాప్తికి కారణం అవుతాయంటోంది సైన్స్.

**98 శాతం రాబందులు మాయం**

మనదేశంలో ఒకప్పుడు ఒకప్పుడు రాబందులు పెద్ద సంఖ్యలో కనిపించేవి. చనిపోయిన పశువుల కళేబరాల కోసం వెతుకుతూ, ఆకాశంలో ఎగురుతూ ఉండేవి. కానీ, గత రెండు దశాబ్దాలుగా మన దేశంలో రాబందుల సంఖ్య బాగా తగ్గిపోయింది. 1990లో 5 కోట్లు రాబందులు ఉండేవి. ఇప్పుడు 98 శాతం చనిపోయాయి. దానికి కారణం పసుశులకు ట్రీట్మెంట్ ఇచ్చేందుకు వాడే మందులు. నాన్-స్టెరాయిడల్ పెయిన్ కిల్లర్ డైక్లోఫెనాక్ రాబందులకు ప్రాణాంతకంగా మారుతోంది. ఈ ఇంజెక్షన్లు వేసుకున్న పశువుల కళేబరాలను తిన్న రాబందులు కిడ్నీలు ఫెయిల్ అయి చనిపోతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. పశువులకు డైక్లోఫెనాక్ వాడకాన్ని ఆపేయాలని 2006లో నిర్ణయం తీసుకున్న తర్వాత రాబందుల మరణాలు తగ్గాయి. కానీ, ఇప్పటికే రాబందుల సంఖ్య నూటికి 98 శాతం తగ్గిపోయాయి.

**భారీగా ప్రాణ, ఆర్థిక నష్టం**

రాబందుల సంఖ్య గణనీయంగా తగ్గడం వల్ల పశువుల కళేబరాల నుంచి ప్రమాదకరమైన బ్యాక్టీరియాలు విస్తరించి, జనాలకు ఇన్‌ఫెక్షన్లు సోకుతున్నట్లు అమెరికన్ ఎకనామిక్



అసోసియేషన్ జర్నల్ వెల్లడించింది. ఈ రిపోర్టు ప్రకారం 2000 సంవత్సరం నుంచి 2005 మధ్యకాలంలో భారత్ లో ఏడాదికి లక్ష మందికి పైగా జనాలు వైరల్ ఇన్ఫెక్షన్స్ తో చనిపోయినట్లు వెల్లడించింది. సో, రాబందులు లేకపోవడం వల్ల మనిషి మనుగకే తీవ్ర ముప్పు ఏర్పడుతోంది. రాబందుల సంఖ్య తగ్గిపోయిన తర్వాత మన దేశంలో కొన్ని ప్రాంతాల్లో మనుషుల మరణాల సంఖ్య 4 శాతానికి పైగా పెరిగినట్లు పరిశోధకులు చెప్తున్నారు. ప్రతి ఏటా ఇన్ఫెక్షన్లతో చనిపోవడానికి కారణం రాబందులు లేకపోవడమేనని వెల్లడించారు. రాబందులు లేకపోవడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు 5 లక్షల 77 వేల 754 కోట్ల నష్టం వాటిల్లినట్లు చెప్పారు.

**ఉన్న రాబందులను కాపాడుకోక తప్పదు!**

రాబందుల సంఖ్య తగ్గిపోవడం వల్ల జంతు కళేబరాలు ఎక్కడపడితే అక్కడ పడేయడంతో మనం తాగే నీళ్లలో పాథోజెన్లు, బ్యాక్టీరియాలు కలిసి మానవమనుగడకు ముప్పుగా మారాయి. రాబందులు చనిపోవడానికి పశువులకు ఉపయోగించే ప్రమాదకర ఇంజెక్షన్లు మాత్రమే కాదు, ఇంకా చాలా కారణాలు ఉన్నాయి. అడవులు తగ్గిపోవడం, వన్యప్రాణుల వేట, ప్రస్తుత వాతావరణ మార్పుల కారణంగా జీవించలేకపోతున్నాయి. దాని ప్రభావం మనుషుల మీద పడుతున్నది. ఒకప్పుడు దక్షిణభారత దేశంలో 300కి పైగా రాబందులు ఉన్నాయి. కానీ, ఇప్పుడు ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఉన్నవాటిని కాపాడుకునే ప్రయత్నం చేయాలంటున్నారు పర్యావరణవేత్తలు. లేదంటే మానవ మనుగడకు మరింత ముప్పు వాటిల్లే అవకాశం ఉందంటున్నారు.

# పిఠాపురం పీహెచ్‌సీకి మహర్దశ - వైద్య సిబ్బంది.. వైద్య పరికరాలు



అమరావతి : ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రాతినిథ్యం వహిస్తున్న పిఠాపురం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి మహర్దశపట్టింది. తన నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు పవన్ ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులోభాగంగా, తొలుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సౌకర్యాల కొరతను తీర్చారు. అలాగే, నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం ఆయన అధికారులతో ఎప్పటికపుడు సమీక్ష నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా అధికారుల బృందాన్ని తన నియోజకవర్గానికి పంపించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలపై పరిశీలన చేయించి నివేదికలు తెప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో పిఠాపురంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో వైద్యులు, సిబ్బంది కొరత, ఎక్స్‌రే యూనిట్ పని చేయకపోవడాన్ని గుర్తించారు. దీనిపై కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి, హెచ్.ఓ లతో ఆయన చర్చించారు. తక్షణమే పిఠాపురం సీహెచ్‌సిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. నియోజకవర్గంలో పెద్ద ఆస్పత్రి అయిన సీహెచ్‌సిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో జిల్లా కలెక్టర్ పిఠాపురం సీహెచ్‌సికి సివిల్ అసిస్టెంట్ సర్జన్, మెడికల్ ఆఫీసర్‌తో పాటు ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఒక జనరల్ డ్యూటీ అటెండెంట్‌లను నియమించారు. అలానే ఎక్స్‌రే యూనిట్‌ను పునరుద్ధరించారు. దీంతో ఎక్స్‌రే యూనిట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. సీహెచ్‌సీ మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఖుద్స్‌ఫోర్స్ చీఫే ఇరాన్ ఇంటి దొంగ.. ఇంటరాగేషన్‌లో కుప్పకూలిన ఖానీ

న్యూఢిల్లీ : ఇరాన్ టాప్ కమాండర్ ఒకరు ఇజ్రాయెల్ ఏజెంట్‌గా పని చేస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. తాజాగా అలాంటి పరిస్థితే ఇరాన్‌కు మరోసారి పునరావృతమైందని పశ్చిమ దేశాల పత్రికలు కథనాలను ప్రచురిస్తున్నాయి. ఐఆర్‌జీసీ ఖుద్స్ ఫోర్స్ చీఫ్‌ను ఇరాన్ దళాలు బంధించి ఇంటరాగేషన్ చేస్తున్నాయట. ఆ సమయంలో అతడికి తీవ్రమైన గుండెపోటు వచ్చినట్లు స్కైన్యూస్ అరబిక్‌లో కథనం ప్రచురించారు. వెంటనే అతడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొంది. అతడి సన్నిహిత బృందాన్ని కూడా ఇరాన్ దళాలు బంధించినట్లు పేర్కొన్నాయి. సౌదీకి చెందిన అల్ హదిత్ ఛానల్ కథనం ప్రకారం.. ఖానీ ఇటీవల హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లా, డిప్యూటీ ఫాద్ షుక్ర్, ఆపరేషనల్ చీఫ్‌లతో భేటీ అయ్యాడట. ఆ తర్వాత వారిపై ఇజ్రాయెల్ దాడి చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఐఆర్‌జీసీ దళాల్లో ఇజ్రాయెల్ నిఘా సంస్థలు చొచ్చుకొచ్చినట్లు ఇరాన్ బలంగా అనుమానిస్తోంది. ఇటీవల హెజ్‌బొల్లా నూతన చీఫ్ సఫీద్దిన్‌తో భేటీ కావాల్సిన సమయంలో ఇజ్రాయెల్ దాడి జరిగింది. ఇజ్రాయెల్‌పై నిఘా వేయమని నియమించిన సీక్రెట్ విభాగం చీఫ్.. మా సమాచారం టెల్‌అవీవ్‌కు అందించాడని ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమూద్ అహ్మదిన్‌జాద్



ఇటీవల వాపోయారు. నాడు దాదాపు 20 మంది ఇంటెలిజెన్స్ సిబ్బంది డబుల్ ఏజెంట్లుగా మారిపోయి ఇజ్రాయెల్‌కు అత్యంత కీలకమైన అణు రహస్యాలను చేరవేశారన్నారు. ఈ వ్యాఖ్యలతో ఇరాన్ భద్రత, నిఘా వ్యవస్థలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మా నిఘా సంస్థకు చెందిన ఓ అధిపతే ఇజ్రాయెల్ గూఢచారని 2021లోనే బయటపడిందన్నారు. వాస్తవానికి మొస్సాద్ ఓ ఆపరేషన్ చేసి దాదాపు 1,00,000 అణుపత్రాలను అపహరించింది.

# గుడ్‌న్యూస్.. ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను మినహాయింపు పొడిగింపు

అమరావతి : పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఇప్పుడు పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాలకు గుడ్‌బై చెప్పి.. చాలా మంది ఎలక్ట్రిక్ వాహనాలకు మారిపోతున్నారు. గత కొన్ని నెలలుగా ఈ సంఖ్య పెరుగుతోంది. ఇక, ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలను ప్రోత్సహించేలా ప్రభుత్వాలుచర్యలు తీసుకుంటున్నాయి.. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను మినహాయింపు ఉండగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. పన్ను మినహాయింపు గడువును మరో ఆరు నెలలు పాటు పొడిగించింది.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.. 2024 డిసెంబర్ 7 తేదీ వరకూ రాష్ట్రంలో ఈవీలపై పన్ను మినహాయిస్తూ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.. 2018-23తో ముగిసిన ఈవీ విధానం స్థానంలో.. కొత్త విధానం అమల్లోకి వచ్చేంత వరకూ పన్ను మినహాయింపు పొడిగింపుపై నిర్ణయం తీసుకుంటామని ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ ప్రభుత్వం.. ఏపీ మోటారు వాహనాల చట్టం 1963 కింద ఈవీలకు పన్ను మినహాయింపు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.. కాగా, గతంలో పోలిస్తే.. ఇప్పుడు ఈవీలకు



మారేవారి సంఖ్య పెరుగుతూ వస్తుంది.. ఈవీ బైక్‌లతో పాటు.. కార్లకు కూడా డిమాండ్ పెరుగుతోంది.. ఖర్చు కూడా భారీగా కలిసివస్తుండడంతో.. వినియోగదారులు ఈవీలవైపు మొగ్గుచూపుతోన్న విషయం విదితమే.

# ఇది యుద్ధాల యుగం కాదు.. దౌత్యానికి ప్రాధాన్యమివ్వాలి..!





న్యూఢిల్లీ : ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు గ్లోబల్ సౌత్ దేశాలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. లావోస్‌లోని 19వ ఈస్ట్ ఆసియా సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ.. నేను బుద్ధుడి బోధనలను అనుసరించే దేశం నుంచి వచ్చాను అని పేర్కొన్నారు. ఇది యుద్ధాల యుగం కాదు.. యుద్ధంతో సమస్యలకు పరిష్కారాలు లభించవు అని మోడీ వెల్లడించారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు గ్లోబల్ సౌత్ దేశాలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని నరేంద్ర మోడీ తెలిపారు. ఇక, ప్రపంచ శాంతి భద్రతకు ఉగ్రవాదం సైతం తీవ్రమైన పెను సవాలుగా మారింది అని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పుకొచ్చారు. దీన్ని ఎదుర్కొనేందుకు మానవత్వంపై విశ్వాసమున్న శక్తులన్నీ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా సైబర్, సముద్ర, అంతరిక్ష రంగాలలో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవాలి అని ఆయన వెల్లడించారు. కాగా, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, అంతర్జాతీయ చట్టాలను ప్రతి ఒక్కరు గౌరవించాలి.. సమస్యల పరిష్కారానికి చర్చలకు, దౌత్యానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. యురేషియా, పశ్చిమాసియాల్లో శాంతి స్థిరత్వం పునరుద్ధరించాలని ప్రధాని మోడీ తెలిపారు.

# ఓలాను ఆటాడుకుంటున్న కస్టమర్లు.. ఎందుకో తెలిస్తే షాకవుతారు..

అమరావతి : ఎలక్ట్రిక్ స్కూటర్లకు లభిస్తున్న ఆదరణ అందరికీ తెలిసిందే. ప్రతి ఒక్కరూ వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. వివిధ కంపెనీలకు చెందిన అనేక రకాల మోడళ్లు మార్కెట్ లో సందడి చేస్తున్నాయి. ఆధునాతన ఫీచర్లు, స్టైలిష్ లుక్ తో ఆకట్టుకుంటున్నాయి. మంచి రేంజ్, నాణ్యమైన పనితీరుతో ఆకట్టుకుంటున్నాయి. ఎలక్ట్రిక్ మార్కెట్ లో ఓలా కంపెనీ షేర్ కూడా ఎక్కువే. అయితే ఓలా స్కూటర్లు తరచూ మరమ్మతులు గురవుతున్నాయని, ఇబ్బందులను కలిగిస్తున్నాయని వాటిని కొనుగోలు చేసిన కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సోషల్ మీడియాలో కూడా అనే క పోస్టులు వస్తున్నాయి. ఇటీవల ఓ వ్యక్తి విడుదల చేసిన వీడియా వైరల్ మారింది.

**వీడియో వైరల్..:** వీడియో లో కనిపించిన వ్యక్తి తెలిపిన వివరాల ప్రకారం.. అతడు ఓలా సర్వీసింగ్ సెంటర్ లో ఉన్నాడు. తన ఓలా స్కూటర్ ను రెండు నెలల క్రితం సర్వీస్ చేయడానికి ఇచ్చాడు. అతడి స్కూటర్ తో పాటు చాలా స్కూటర్లు ఆ సర్వీస్ సెంటర్ లో ఉన్నాయి. రిపేరు కోసం వచ్చిన వాటినన్నంటినీ చాలా ఇరుకుగా పార్కింగ్ చేశారు. ఓలా స్కూటర్ల వల్ల కస్టమర్లు పడుతున్న ఇబ్బందులకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. సర్వీసింగ్ కు ఇచ్చిన స్కూటర్లు నెలల తరబడి అక్కడే ఉండిపోవడంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు.

**అనేక ఇబ్బందులు..:** అక్కడే ఉన్న మరో ఓలా కస్టమర్ కూడా వీడియోలో తన ఆవేదనను వెల్లడించాడు. స్కూటర్ ను కొనుగోలు చేసి తాను చాలా ఇబ్బందులు పడుతున్నట్టు వాపోయాడు. తన బండికి కొన్నిసార్లు షాకర్ పనిచేయడం లేదని, మొత్తం రీసెట్ అవుతుందన్నారు. ఒక్కోసారి అకస్మాత్తుగా ఆగిపోవడం వల్ల రెండు సార్లు ప్రమాదం బారిన పడ్డానని ఆవేదన వ్యక్తం చేశాడు. ఓలా స్కూటర్ కొనుగోలు చేయాలనుకునే వారు మరోసారి




పునరాలోచించుకోవాలని హితవు పలికాడు. కొత్త స్కూటర్ కోసం దాదాపు రూ.లక్ష వరకూ ఖర్చవుతుంది కాబట్టి తెలివైన నిర్ణయం తీసుకోవాలని సలహా ఇచ్చాడు.

**పోస్టుల యుద్ధం..:** ఓలా స్కూటర్ల సమస్యలు, సర్వీసింగ్ సెంటర్ల ముందు బారులు తీరిన వాహనాల ఫొటోలు తరచూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ స్కూటర్ల వల్ల ఖాతాదారులు పడుతున్న ఇబ్బందులను ఇవి తెలియజేస్తున్నాయి. ఓ సర్వీసింగ్ ముందు రిపేర్ కోసం వచ్చి, దుమ్ముతో అధ్వానంగా ఉన్న ఓలా స్కూటర్ల ఫొటోను హాస్యనటుడు కునాల్ కమ్రా పోస్టు చేశాడు. దానిపై ఓలా సీఈవో భవీష్ అగర్వాల్ స్పందించాడు. డబ్బులు తీసుకుని కమ్రా ఆ పోస్టు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడిచింది.

**ఓలా స్టాక్ ధర పతనం.. :** ఏదిఏమైనా ఓలా స్కూటర్ల పనితీరు సక్రమంగా లేక ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎంతో ఇష్టంగా కొనుగోలు చేసిన వాహనం పనిచేయకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఓలా స్టాక్ లపై కూడా ప్రభావం చూపింది. వాటి ధర కూడా తగ్గటానికి కారణమైంది.

# హ్యుందాయ్ మోటార్స్‌కు షాక్.. భారీ తగ్గిన షేర్ డిమాండ్.. కారణమిదేనా?




అమరావతి : స్టాక్ మార్కెట్‌ను అనేక అంశాలు ప్రభావితం చేస్తాయి. కొన్ని స్టాక్‌ల ధరలు విపరీతంగా పెరుగుతాయి. మరికొన్ని ఉన్నట్టుండి తగ్గిపోతాయి. కాబట్టి మార్కెట్ తీరుతెన్నులను పెట్టుబడిదారులు అర్థం చేసుకోవాలి. స్టాక్‌లను అమ్మాలన్నా, కొనాలన్నా స్పష్టత చాలా ముఖ్యం. వివిధ కంపెనీలు ఐపీవోకు వచ్చినప్పుడు స్టాక్ మార్కెట్ లో సందడి నెలకొంటుంది. లావాదేవీలు జోరుగా సాగుతాయి. ఆయా కంపెనీల స్టాక్ లను కొనేందుకు పోటీ నెలకొంటోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యుందాయ్ మోటార్ అక్టోబర్ 15వ తేదీన ఐపీవోకు రానుంది. రికార్డు స్థాయిలో దాదాపు రూ.28 వేల కోట్లు సేకరించాలని లక్ష్యగా పెట్టుకుంది. అయితే ఈ కంపెనీ అన్ లిస్టెట్ షేర్ ధర ఐపీవో కంటే ముందుగానే గణనీయంగా పడిపోయింది.

**అక్టోబర్ 15న ప్రారంభం.. :** హ్యుందాయ్ మోటార్ ఇండియా కంపెనీ ఐపీవో కోసం ఇన్వెస్టర్లందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దీని షేర్లు పొంది భారీగా లిస్టింగ్ గెయిన్స్ సాధించాలని చూస్తున్నారు. హ్యుందాయ్ కంపెనీ ఐపీవో అక్టోబర్ 15న ప్రారంభమై 17న ముగుస్తుంది. అయితే ఊహించని విధంగా ఈ కంపెనీ గ్రే మార్కెట్ ప్రీమియం (జీఎంపీ) భారీగా పడిపోయింది. సెప్టెంబర్ చివరిలో రూ.570 గా ఉంది. గతవారం రూ.360 వద్ద నమోదైంది. అయితే కంపెనీ ఐపీవో ప్రైస్ బ్యాండ్ ను రూ. 1865 - 1960గా ఫిక్స్ చేసినట్టు ప్రకటించిన తర్వాత ఈ మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుతం హ్యుందాయ్ ఐపీవో జీఎంపీ కేవలం రూ.147గా కొనసాగుతోంది. సెప్టెంబర్‌తో పోల్చితే దాదాపు 72 శాతం పతనమైంది.

**పెరిగే అవకాశం..:** ప్రస్తుతం ఉన్న ట్రెండ్ ప్రకారం హ్యుందాయ్ ఐపీవో షేర్లు కేవలం ఏడు శాతం లిస్టింగ్ గెయిన్స్ అందించే అవకాశం ఉంది. కానీ ఇది చాలా తక్కువ లాభమని చెప్పవచ్చు. అయితే జీఎంపీ ఎప్పుడూ ఒకేలా ఉండదు. మార్కెట్ తీరుతెన్నులను బట్టీ మారుతూ ఉంటుంది.

**లాభాల బాట.. :** హ్యుందాయ్ మోటార్ ఇండియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గే తమ కంపెనీ సామర్థ్యంపై నమ్మకం ఉందన్నారు. జీఎంపీ తప్పకుండా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కంపెనీ 2024 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.6,060 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాదితో పోల్చితే దాదాపు 28.7 శాతం పెరిగింది. కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 15.8 శాతం పెరిగి రూ.69,829 కోట్లకు చేరుకుంది.

**ఐపీవో లక్ష్యాలు.. :** హ్యుందాయ్ కంపెనీ ఐపీవోలో దాదాపు రూ.28 వేల కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆటోమేకర్ ఆఫర్ కోసం ఒక్కో షేర్ కు రూ.1865-1960 మధ్య ధరను నిర్ణయించింది. కంపెనీ విలువ రూ.1.6 లక్షల కోట్లు పబ్లిక్ ఆఫర్ ను అక్టోబర్ 15న సబ్ స్క్రిప్షన్ కోసం తెరుస్తారు, 17న ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం అక్టోబర్ 14న వేలం వేస్తారు.

# మహా ఎన్నికల వేళ షిండే సర్కార్ భారీ ప్లాన్-15 లక్షల ఓబీసీలకు లబ్ది..!



న్యూఢిల్లీ : ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న మహారాష్ట్రలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా ఓటర్లను బుజ్జగించేందుకు షిండే సర్కార్ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే లోక్ సభ ఎన్నికల్లో తగిలిన ఎదురుదెబ్బల నేపథ్యంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్న బీజేపీ-శివసేన-ఎన్సీపీ కూటమి ప్రభుత్వం ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 15 లక్షల మందికి లబ్ది చేకూరబోతోంది. రాష్ట్రంలో ఓబీసీలకు ప్రస్తుతం రిజర్వేషన్లు పొందేందుకు అమల్లో ఉన్న 8 లక్షల ఆదాయ పరిమితిని 15 లక్షలకు పెంచేలా కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని నిన్న సమావేశమైన మహారాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నాన్-క్రీమీలేయర్ ఆదాయ పరిమితి పెంపు కోసం ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు. తద్వారా రిజర్వేషన్ల ఫలాలు మరింత ఎక్కువ మందికి అందుతాయని ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్రంలో భారీ ఎత్తున్న ఉన్న ఓబీసీలకు పూర్తిగా రిజర్వేషన్ల ఫలాలు అందించడం వీలు కావడం లేదు. దీనికి ప్రధాన కారణం నాన్-క్రీమీలేయర్ ఆదాయ పరిమితే. అందుకే మరింత ఎక్కువ మందికి రిజర్వేషన్ల ప్రయోజనం కల్పించేందుకు వీలుగా ఈ పరిమితి పెంచేలా కేంద్రానికి ప్రతిపాదనలు చేయబోతోంది. అయితే కేంద్రం దీన్ని ఆమోదిస్తే ఇతర రాష్ట్రాలు కూడా ఇదే డిమాండ్ ను తెరపైకి తెచ్చే ప్రమాదం పొంచి ఉంది. దీంతో కేంద్రం తీసుకోబోయే నిర్ణయం ఉత్కంఠ రేపుతోంది.

# జమిలికి చంద్రబాబు సై - ఏపీలో ముందస్తు, జగన్ కు కలిసొచ్చేనా..!

అమరావతి : ఏపీలో ముందస్తు ఎన్నికలు ఖాయమా. షెడ్యూల్ ప్రకారం 2029లో జరగాల్సిన ఎన్నికలు 2027 ద్వితీయార్ధంలో జరగనున్నాయా. ఢిల్లీ నుంచి అమరావతి వరకు జరుగుతున్న చర్చలు అవుననే అంటున్నాయి. తాజాగా ఢిల్లీ పర్యటన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు జమిలి ఎన్నికలకు మద్దతు ప్రకటించారు. కేంద్రం జమిలి దిశగా వేగంగా అడుగులు వేస్తుంది. చంద్రబాబు తాజా ప్రకటన తరువాత ఏపీలో కూటమి ప్రభుత్వం ఏం చేయబోతోంది. మాజీ సీఎం జగన్ యాక్షన్ ప్లాన్ ఏంటి. కలిసొచ్చేదెవరికి.



**ఏపీలో 2027లోనే ఎన్నికలు..?**

ఒకే దేశం-ఒకే ఎన్నికలు. 2024 ఎన్నికలకు ముందే దీనికి సంబంధించి కేంద్రం పక్కా ప్లాన్ తో వ్యవహరించింది. మాజీ రాష్ట్రపతి కోవింద్ తో కమిటీ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ నివేదిక కూడా ఇచ్చింది. కొద్ది రోజుల క్రితం కేంద్రం ఆ రిపోర్టును ఆమోదించింది. శీతాకాల పార్లమెంట్ సమావేశా ల్లో జమిలికి సంబంధించిన బిల్లులను ఆమోదించేలా కార్యారణ సిద్ధం అవుతోంది. ఇదే సమయం లో ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేత సీఎం చంద్రబాబు సైతం జమిలికి మద్దతు ప్రకటించారు. పార్లమెంట్ తో పాటుగా ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగటం ఖాయంగా కనిపిస్తోంది.

**చంద్రబాబు సిద్ధం**

షెడ్యూల్ ప్రకారం 2029 మార్చి తరువాత ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే, ఢిల్లీ ముఖ్య నేతల్లో జరుగుతున్న చర్చ మేరకు 2027 జూన్ నుంచి ఎప్పుడైనా జమిలి జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ఏపీలోనూ ముందస్తు ఎన్నికలు ఖాయమనే అభిప్రాయం ఉంది. దీంతో..ఈ నిర్ణయానికి మద్దతు ప్రకటిస్తూనే.. ఆ దిశగానే పాలనా పరంగా. రాజకీయంగా చంద్రబాబు నిర్ణయాలు అమలు చేసేలా సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. కేంద్రం తీసుకొచే బిల్లుల ద్వారా సాంకేతిక సమస్యలను సైతం అధిగమించి జమిలి నిర్వహణకు మోదీ ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. దీంతో, ఏపీలోనూ 2027 లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉందనే చర్చ బలంగా వినిపిస్తోంది.

**కలిసొచ్చేదెవరికి**

అదే జరిగితే ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు మాత్రమే పూర్తవుతుంది. దీంతో.. తమ హామీల అమలు..రాజధాని...పోలవరం చంద్రబాబుకు ప్రధాన అంశాలుగా మారనున్నాయి. జమిలి ఖాయమని భావిస్తున్న వేళ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఇదే మూడు పార్టీల కూటమిగా కొనసాగుతారా అనేది కీలక అంశం. మరో వైపు మాజీ సీఎం జగన్ తిరిగి తమకు అధికారం దక్కటం ఖాయమనే ఇప్పటికే చెబుతున్నారు. పార్టీ ప్రక్షాళన నిర్ణయాలు తీసుకుంటూనే..కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. దీంతో.. ప్రచారం సాగుతున్నట్లుగా 2027లోనే ఎన్నికలు వస్తే ఎవరికి కలిసి వస్తుందనేది ఇప్పుడు కీలక చర్చగా మారుతోంది.

# విమానానికి బాంబు బెదిరింపు.. 6 గంటలపాటు నిలిచిపోయిన ఫ్లైట్..



హైదరాబాద్ : ఈ మధ్య విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు కాల్స్, ఈమెయిల్స్ పెరిగిపోయాయి. తాజాగా గురువారం అధికారులకు బాంబు బెదిరింపు ఇమెయిల్ రావడంతో ఇండిగో విమానం హైదరాబాద్ విమానాశ్రయంలో నిలిచిపోయింది. విమానం దాదాపు 6 గంటల పాటు ఎయిర్ పోర్టులో ఆగాల్సి వచ్చింది. ఓ ఇండిగో విమానం కోయంబత్తూర్ నుంచి చెన్నై వయా హైదరాబాద్ మీదుగా బయల్దేరింది. కోయంబత్తూర్ నుంచి హైదరాబాద్ లో విమానం ల్యాండ్ అయింది. విమానం దిగే వారు దిగిపోయారు. చెన్నై వెళ్లే వారు విమానం ఎక్కారు. విమానం 181 మంది ప్యాసింజర్లతో టేకాఫ్ కావడానికి సిద్ధంగా ఉండగా విమానాశ్రయ అధికారులకు గుర్తుతెలియని వ్యక్తి బాంబు బెదిరింపు మెయిల్ పంపాడు. వెంటనే అప్రమత్తమైన అధికారులు విమానాన్ని నిలిపివేసి బాంబు స్క్వాడ్ కు సమాచారం ఇచ్చారు. దీంతో అప్రమత్తమైన ఎయిర్?పోర్టు అధికారులతో పాటు సీఐఎస్ఎఫ్ ఇంటెలిజెన్స్, ఆర్జీఐఏ పోలీసులు బాంబు స్క్వాడ్ ఆరు గంటలపాటు విమానాన్ని తనిఖీ చేశారు. విమానంలో ఎలాంటి పేలుడు పదార్థాలు కనిపించకపోవడంతో హైదరాబాద్ నుంచి చెన్నైకి ప్రయాణికులతో సహా బయలుదేరింది. బెదిరింపు ఈమెయిల్ ఎవరు పంపారు అనేది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. ఇటీవల ఇండిగో ఎయిర్లైన్స్ తన నెట్వర్క్ను భారీగా విస్తరిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ విమానాశ్రయం నుంచి నేరుగా పలు నగరాలకు విమాన సర్వీసులు ప్రారంభించింది. సెప్టెంబర్ 28, 2024న ఇండిగో విమానయాన సంస్థ హైదరాబాద్ నుంచి ప్రయాగ్‌రాజ్, ఆగ్రాలకు నేరుగా విమానాలను ప్రవేశపెట్టింది. దేశీయ విమాన ప్రయాణానికి కీలకమైన కేంద్రంగా రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎదుగుతోంది. అగర్తల, కాన్పూర్, ఆగ్రా, జమ్ము, ప్రయాగ్‌రాజ్, అయోధ్య అనే ఆరు నగరాలకు విమానయాన సంస్థ నేరుగా విమానాలను నడుపుతోంది.

# నవరాత్రుల వేళ అపచారం..పీఎం బహూకరించిన కాళిమాతా కిరీటం చోరీ..

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా దేవీ నవరాత్రి ఉత్సవాల సంబరాలు అంబరాన్నంటాయి. అన్నీ చోట్ల ఘనంగా దుర్గాపూజ వేడుకలను జరుపుకుంటున్నారు. ఈ దుర్గాష్టమి సందర్భంగా దేశవ్యాప్తంగా చాలాచోట్ల సెలవులు కూడా ఇచ్చేసారు. అయితే, బంగ్లాదేశ్ ప్రభుత్వం కూడా నాలుగు రోజులపాటు సెలవు ప్రకటించారు. దేశం మొత్తం పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటున్నారు. ఇదిలా ఉండగా నవరాత్రుల వేళ అమ్మవారి ఆలయంలో అపచారం జరిగింది. బంగ్లాదేశ్‌లో ఎంతో ప్రతిష్టి చెందిన సత్‌ఖిరా నగరంలోని శ్యామ్‌నగర్‌లో ఉన్న ప్రసిద్ధ జెషోరేశ్వరి కాళీ ఆలయంలోని బంగారు కిరీటం అపహరణకు గురైంది. ఈ చోరీ ఘటన ఆలయంలో ఉన్న సీసీటీవీలో రికార్డైంది. అందులో ఓ యువకుడు అమ్మవారి బంగారు కిరీటం తీసుకెళ్తున్న దృశ్యాలు కాస్త వెలుగులోకి వచ్చాయి. బంగ్లాదేశ్‌లోని ప్రఖ్యాతి గాంచిన ఈ కాళీమాతా ఆలయ కిరీటంతో ప్రధాని నరేంద్ర మోదీకి ఓ ప్రత్యేక అనుబంధం ఉంది. 2021లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బంగ్లాదేశ్‌లో పర్యటనలో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఈ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాదు, ఆ అమ్మవారికి బంగారు కిరీటాన్ని కూడా బహుమతిగా అందజేసారు. అయితే, ఇప్పుడు ఈ కిరీటం దుర్గాపూజ ప్రత్యేక సందర్భంలో అపహరణకు గురవడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఆలయంలో గురువారం (అక్టోబర్ 10) మధ్యాహ్నం 2:47 నుండి 2:50 గంటల మధ్య ఈ దొంగతనం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు దిలీప్ కుమార్ బెనర్జీ రోజువారీ పూజను పూర్తి చేసిన అనంతరం, ఆలయ తాళాలు



దాని నిర్వహణ బాధ్యత రేఖ సర్కార్‌కు అప్పగించారు. అయితే ఇతర పనుల్లో నిమగ్నమైన వారు, తిరిగి వచ్చి చూసే సరికి కాళి మాత బంగారు కిరీటం అదృశ్యమైంది. దీంతో ఈ విషయాన్ని వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఈ సంఘటనపై విచారణ ప్రారంభించారు. ఈ ఆలయంలోని అమ్మవారి కిరీటం వెండితో తయారు చేసి, బంగారంతో కప్పబడి ఉంది. ఈ కిరీటం ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ ఆలయం 51 శక్తి పీఠాలలో ఒకటిగా పేరుగాంచింది. "జెషోరేశ్వరి" అనే పేరుకు "జెషోర్ దేవత" అని అర్థం వస్తోందని పురాణాలు చెబుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మార్చి 27, 2021న బంగ్లాదేశ్ పర్యటన సందర్భంగా ఈ ఆలయాన్ని సందర్శించారు. అదే రోజు, అమ్మవారికి ప్రధానమంత్రి బంగారు కిరీటంతో పూలమాల వేశారు.


# సొంత పార్టీ నాయకుల ఒత్తిళ్లి, చైర్మన్ పదవికి రాజీనామా చెయ్యాలని డిమాండ్



అమరావతి :మూడు నెలల క్రితం జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో జగన్ ప్రభుత్వం పతనం అయ్యింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నారా చంద్రబాబు నాయుడు సీఎంగా, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ప్రస్తుతం వైసీపీ చెందిన అనేక మంది ఎంపీలు, మాజీ మంత్రులు, వైసీపీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం, జనసేన, బీజేపీలోవైసీపీ నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర పార్టీలలోకి జంప్ కాకుండా చూసుకోవాలని మాజీ సీఎం జగన్ చేస్తున్న ప్రయత్నాలు విఫలం అవుతున్నాయి. మాజీ మంత్రి, సొంత బాబాయ్ బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరిపోవడంతో జగన్ షాక్ అయ్యారు. ఇద్దరు మాజీ ఎంపీలు సైతం వారి పదవులకు రాజీనామా చేసి టీడీపీలో చేరిపోయారు. ఇప్పుడు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కదిరి మునిసిపల్ చైర్మన్ ను ఆమె పదవికి రాజీనామా చెయ్యాలని సొంత పార్టీ కౌన్సిలర్లు, ఆ పార్టీ నాయకులు ఒత్తిడి చెయ్యడం హాట్ టాపిక్ అయ్యింది. కదిరి మునిసిపల్ ఎన్నికల్లో వైసీపీ కౌన్సిలర్లు విజయం సాదించారు. కదిరి మునిసిపాలిటీలో వైసీపీ కౌన్సిలర్లు ఎక్కువ మంది విజయం సాదించడంతో అదే పార్టీకి చెందిన నజీమున్నీసాను చైర్మన్ గా ఎన్నుకున్నారు. సుమారు మూడు సంవత్సరాల నుంచి మీరు చైర్మన్ గా పని చేస్తున్నారని, అయినా పట్టణంలోని 36 వార్డుల్లో ఒక్క వార్డులో కూడా పనులు చేయించలేదని, మీరు సక్రమంగా పని చెయ్యడం లేదని వైసీపీ కౌన్సిలర్లు చైర్మన్ నజీమున్నీసాపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్బంగా సొంత పార్టీ చైర్మన్ నజీమున్నీసా ఆమె పదవికి రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తూ వైసీపీకి చెందిన 18 మంది కౌన్సిలర్లు ఆమెకు వినతి పత్రం రాసి అందులో సంతకాలు చేసిన లెటర్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సొంత పార్టీ నాయకులు రాజీనామా చెయ్యడంతో కదిరి మునిసిపల్ చైర్మన్ నజీమున్నీసా కూడా ఆ పార్టీ కౌన్సిలర్లు, వైసీపీ నాయకుల తీరుపై మండిపడ్డారని తెలిసింది. కదిరి మునిసిపల్ చైర్మన్ నజీమున్నీసా సక్రమంగా వైసీపీ కోసం పని చెయ్యలేదని, అందుకే ఎమ్మెల్యే ఎన్నికల్లో టీడీపీ గెలిచిందని, అందుకే ఆమె బాధ్యత వహించి ఆమె పదవికి రాజీనామా చెయ్యలని వైసీపీ కౌన్సిలర్లు అంటున్నారు. కదిరి మునిసిపాలిటీలో వైసీపీ కౌన్సిలర్లు రెండు వర్గాలుగా చీలిపోవడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. కదిరి మునిసిపల్ వ్యవహారం ఎంత వరకు దారితీస్తుందో అంటూ ఇప్పుడు కదిరి పట్టణంలో తీవ్ర చర్చకు దారితీసింది.

# అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రవాస భారతీయుల మద్దతెవరికి..!

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్ష సమరానికి కౌంట్ డౌన్ మొదలైంది. అధ్యక్ష ఎన్నికల్లో నువ్వా నేనా అన్నట్లుగా ట్రంప్- కమలా హారీస్ పోటీ పడుతున్నారు. అమెరికా ఎన్నికల్లో భారతీయ అమెరికన్ల పాత్ర కీలకంగా మారుతోంది. పలు రాష్ట్రాల్లో వారి మద్దతు డిసైడింగ్ ఫ్యాక్టర్ గా కనిపిస్తోంది. సర్వే సంస్థల రిపోర్ట్స్ లో ఆసక్తి కర అంశాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో..ఇరు పార్టీలు వీరి మద్దతు కోసం చివరి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇంతకీ మెజార్టీ మద్దతు దక్కేది ఎవరికి.



**కీలక పాత్ర :** అమెరికా ఎన్నికలు ఈ సారి గతం కంటే భిన్నంగా కనిపిస్తున్నాయి. ఈ సారి హెూరా హెూరీ సమరం తప్పేలా లేదు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ముచ్చటగా మూడో సారి ట్రంప్ అధ్యక్ష రేసులో ఉన్నారు. డెమోక్రటిక్ పార్టీ నుంచి భారతీయ కుటుంబ మూలాల నుంచి వచ్చిన ప్రస్తుత అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారీస్ పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో భారతీయ ప్రవాసులు కీలక పాత్ర పోషించనున్నారు. భారతీయ మూలాలు ఉన్నా కమలా హారీస్ పైన భారతీయ అమెరికన్లలో భిన్నాభిప్రాయాలు కనిపిస్తున్నాయి. అదే సమయంలో ట్రంప్ పైన ఆశించిన స్థాయిలో సానుకూలత కనిపించటం లేదు.

**ఎవరికి మద్దతు :** అధ్యక్షుడిగా ట్రంప్ పని తీరు..వ్యవహార శైలి పైన పూర్తి అవగాహన ఉండటంతో మద్దతు పైన ఆచి తూచి స్పందించారు. ట్రంప్ కంటే ఒక విధంగా భారతీయ అమెరికన్లలో కమలా వైపే ఎక్కువగా మొగ్గు కనిపిస్తున్నట్లు ప్రవాస భారతీయ సంఘాల నేతలు చెబుతున్నారు. తాను అధ్యక్షుడిగా గెలిస్తే వలసదారుల విషయంలో తీసుకునే చర్యల పైన ట్రంప్ చేస్తున్న ప్రకటనలు వ్యతిరేకతకు కారణంగా మారుతున్నాయి. సర్వే సంస్థల అంచనాల ప్రకారం భారతీయ అమెరికన్లలో 68 శాతం మంది కమలా హరిస్ కు మద్దతుగా ఉండగా.. 29 శాతం మంది మాత్రమే ట్రంప్ కు అనుకూలంగా ఉన్నట్లు వెల్లడైంది.

**ఆ రాష్ట్రాల్లో కీలకం:** అమెరికాలోని జార్జియా, కాలిఫోర్నియా, టెక్సాస్, న్యూజెర్సీ వంటి రాష్ట్రాల్లో భారతీయ అమెరికన్లు పెద్ద సంఖ్యలో ఉండటంతో అక్కడ వారి మద్దతు కోసం రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. తాజా లెక్కల ప్రకారం అమెరికాలో దాదాపు 4.8 మిలియన్ల భారతీయ అమెరికన్లు ఉన్నారు. వీరిలో 21% మంది తాము ఇండియన్ అమెరికన్లుగా చెప్పుకుంటున్నారు. భారత్ - అమెరికా మధ్య సంబంధాల విషయంలోనూ డెమోక్రాట్ అధ్యక్షుల సమయంలోనే పురోగతి ఉందనే అభిప్రాయం కనిపిస్తోంది. ఇదే సమయంలో భారతీయ అమెరికన్లు స్థానికంగా అనేక సంఘాలు ఏర్పాటు చేసుకొని తమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. దీంతో.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో వీరి మద్దతు ఎవరికి దక్కుతుంది.. ఎవరి విజయానికి దోహదం చేస్తుందనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారింది.

# ఏపీలో దసరా పండుగకు తప్పని మందు కష్టాలు..



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళం పాడాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో మద్యం దుకాణాల్లో గత రెండు వారాలుగా కొరత ఏర్పడింది. మొదట్లో దుకాణాల్లో పనిచేసే ఉద్యోగులు ఆందోళనకు దిగడంతో విక్రయాలకు అంతరాయం ఏర్పడింది. విధిలేని పరిస్థితుల్లో విక్రయాలు చేస్తున్నా ఎటూ పోయే ఉద్యోగం ఉంటే ఎంత, పోతే ఎంత అనుకుని అందిన కాడికి వసూలు చేస్తున్నారు. ప్రతి బాటిల్‌పై రూ. 10 నుంచి రూ. 25వరకు బ్రాండ్‌ను బట్టి అదనంగా వసూలు చేస్తున్నారు. మరో రెండు మూడు రోజుల్లో ప్రభుత్వ మద్యం దుకాణాలు పూర్తిగా మూతబడనుండటంతో ప్రభుత్వ దుకాణాల్లో విక్రయాలపై ఆంక్షల్ని లెక్క చేయడం లేదు. ఏపీబీసీఎల్ నుంచి మద్యం దుకాణాలకు సరఫరా చేసే బ్రాండ్ల సంఖ్య కూడా తగ్గిపోయింది. దుకాణాలకు బదులు బార్‌లకు సరఫరా చేయడం మేలని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు. దీంతో సేల్స్ ఎక్కువగా ఉండే బ్రాండ్లు మద్యం దుకాణాల్లో కనిపించడం లేదు. దసరా పండుగను ఉత్సాహంగా చేసుకునే అసంఘటిత రంగ కార్మికుల జేబులకు ఈ రూపంలో చిల్లు పడుతోంది. మరోవైపు ప్రైవేట్ మద్యం దుకాణాలకు లైసెన్స్‌ల కేటాయింపు ప్రక్రియ దసరా నాటికి కొలిక్కి తేవాలని భావించినా మద్యం సిండికేట్ల దెబ్బకు గడువు తేదీ పొడిగించాల్సి వచ్చింది. శుక్రవారం సాయంత్రం వరకు మద్యం దుకాణాలకు టెండర్లు వేసేందుకు గడువు ఉంది. దుకాణాల లాటరీ ప్రక్రియను అనుకున్న గడువులోగా పూర్తి కాలేదు. దీంతో గత రెండు వారాలుగా బార్ అండ్ రెస్టారెంట్లకు కాసుల వర్షం కురుస్తోంది. ఎక్సైజ్ శాఖ కూడా వాటినే ప్రోత్సహిస్తోంది. దీంతో ప్రతి క్వార్టర్ మీద రూ. 100 అదనంగా వెచ్చించాల్సి వస్తున్న అధికారులు చూసిచూడనట్టు వదిలేస్తున్నారు. మరోవైపు ఏపీలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం గురువారం రాత్రి 8 గంటల కు 65,629 దరఖాస్తులు అందాయి. గురువారం ఒక్కరోజే 7,920 దరఖాస్తులు వచ్చాయి. నాన్ రిఫండ బుల్ ఫీజుల రూపంలో ప్రభుత్వానికి రూ. 1,312,58 కోట్ల ఆదాయం సమకూరింది. ఒక్కో దరఖాస్తుకు రూ.రోండు లక్షల డిపాజిట్ నిబంధనతో ఖజానాకు ఆదాయం సమకూరింది. దరఖాస్తుల స్వీకరణకు శుక్రవారం సాయంత్రం వరకు గడువు ఉంది. చివరి రోజు మరో 20 వేల దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు. దరఖాస్తుల సంఖ్య 80 వేలు దాటే అవకాశముంది.

**కాసులు కురిపించనున్న మద్యం వ్యాపారం..**

గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ. 36వేల కోట్ల రుపాయల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. ఇందులో డిస్టిలరీల నుంచి కొనుగోలు వ్యయాన్ని తీసేసినా దాదాపు రూ. 30వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది. ఇప్పుడు ప్రైవేట్ మద్యం దుకాణాలకు 20శాతం కమిషన్ చెల్లింపు ప్రాతిపదికన మద్యం దుకాణాలు కేటాయిస్తున్నారు. దీంతో ఆదాయం పడిపోతుందనే వాదనలు కూడా ఉన్నాయి. ఐదేళ్లుగా మద్యం వ్యాపారాలకు దూరంగా ఉన్న రాజకీయ నాయకులు కొత్త పాలసీ రావడంతో ఎమ్మెల్యేలతో కలిసి సిండికేట్లుగా మారిపోయారు. కొన్ని చోట్ల ఒక్కో దుకాణానికి సగటున 100కు పైగా దరఖాస్తులు చేస్తున్నారు. లాటరీలో దుకాణం దక్కితే కాసుల వర్షం కురుస్తుందనే అంచనాతోనే మద్యం వ్యాపారంలోకి అడుగు పెడుతున్నారు. మద్యం వ్యాపారంలో వేలు పెట్టొద్దని చంద్రబాబు చెప్పినా ఎవరు ఖాతరు చేయడం లేదు. బయటి వారిని దరఖాస్తు చేయకుండా తక్కువ పోటీకి దుకాణాలు దక్కించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

**దరఖాస్తు ఫీజులతో భారీగా ఆదాయం..**

రాష్ట్రంలోని 3,396 షాపులకు గురువారం సాయంత్రానికి 65,629 దరఖాస్తులు వచ్చాయి. వీటితో రూ. 1,312.58 కోట్ల ఆదాయం సమకూరింది. శుక్రవారం చివరి రోజు కావడంతో దరఖాస్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. కనీసం మరో 15-20వేల దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. దరఖాస్తు ఫీజుల ద్వారా రూ. 1,600-1800 కోట్లఆదాయం వస్తుందని భావిస్తున్నారు. మద్యం దుకాణాలకు కనీసం లక్ష దరఖాస్తులు వస్తాయని అంచనా వేసినా ఎక్కడికక్కడ లిక్కర్ సిండికేట్లు అడ్డుపడి బెదిరింపులకు దిగడంతో చాలా చోట్ల దరఖాస్తు వేయడానికి కూడా ముందుకు రాలేదు. చివరకు గడువు పొడిగించడంతో దరఖాస్తుల సంఖ్య కొంత పెరిగింది.

# అమెరికా ఎన్నికలు.. ఓట్లెక్కువ వచ్చినా ఓడిపోవచ్చు!



న్యూఢిల్లీ : అధ్యక్ష ఎన్నికకు ఎలక్టోరల్ కాలేజీయే కీలకంప్రజాస్వామ్యంలో మామూలుగా... ఎన్నికల్లో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వాళ్ళు నెగ్గినట్లు! కానీ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓట్లెక్కువ వచ్చినా ఓడిపోవచ్చు! తక్కువ వచ్చిన వారూ అధ్యక్ష పీఠం అధిరోహించవచ్చు! ఓట్లెక్కువ వచ్చిన వారు అధ్యక్ష పీఠం ఎక్కుతారనే గ్యారెంటీ ఏమీ లేదు. చరిత్రలో అలా జరిగింది కూడా! వినడానికి కాసింత ఆశ్చర్యంగా అనిపించినా ఇది నిజం! దీనికి కారణం... అమెరికా అధ్యక్ష ఎన్నికల ఎలక్టోరల్ కాలేజీ!

**270 వస్తే నెగ్గినట్లు...:** నాలుగేళ్లకోసారి నవంబరు తొలివారంలో అధ్యక్ష ఎన్నికల్లో దేశవ్యాప్తంగా అమెరికా ప్రజలు పార్టీలు/అభ్యర్థుల వారీగా ఓట్లు వేస్తారు. కానీ వారు ప్రత్యక్షంగా తమ అధ్యక్షుడిని ఎన్నుకోరు. ఆ ఓట్ల ఆధారంగా ఎలక్టోరల్ కాలేజీ ప్రతినిధులు ఎన్నికవుతారు. ఎలక్టోరల్ కాలేజీకి ఎంపికయ్యే వారిని ఎలక్టర్లు అంటారు. వీరంతా డిసెంబరు 17న సమావేశమై అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. మొత్తం 538 ఎలక్టోరల్ సీట్లకుగాను... 270 మద్దతు లభించినవారు అధ్యక్షులవుతారు.

**538 ఇలా... :** ఆయా రాష్ట్రాల్లోని జనాభా ఆధారంగా ఒక్కోరాష్ట్రానికి ఒక్కోలా ఎలక్టోరల్ కాలేజీ స్థానాలుంటాయి. ఉదాహరణకు... కాలిఫోర్నియాకు అత్యధికంగా 54, టెక్సాస్‌కు 40 ఎలక్టోరల్ సీట్లుండగా... తక్కువ జనాభాగల వ్యోమింగ్‌కు మూడు ఎలక్టోరల్ ఓట్లున్నాయి అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న పార్టీలు ఆయా రాష్ట్రాల్లో తమ ఎలక్టర్లను ముందే నిర్ణయిస్తాయి. నవంబరులో ప్రజలు వేసే ఓట్ల ఆధారంగా ఏ పార్టీకి ఎన్ని ఎలక్టోరల్ సీట్లు అనేవి ఖరారవుతాయి. ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థికి ఆ రాష్ట్రంలోని ఎలక్టోరల్ కాలేజీ స్థానాలన్నీ వెళతాయి. ఉదాహరణకు కాలిఫోర్నియాకు 54 ఎలక్టోరల్ ఓట్లున్నాయి. అక్కడ ఈసారి ఎన్నికల్లో కమలా హారిస్‌కు సగం కంటే ఎక్కువగా 50.1 శాతం ఓట్లు (పాపులర్ ఓట్లు) వస్తే ఆ రాష్ట్రానికి చెందిన 54 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు గంపగుత్తగా డెమోక్రాటిక్ పార్టీ ఖాతాలో పడిపో తాయి. అందుకే... దేశవ్యాప్తంగా ఎక్కువ ఓట్లు వచ్చేదానికంటే... 270 ఎలక్టోరల్ కాలేజీ సీట్లు వచ్చేలా ఓట్లు రావటం అధ్యక్ష పీఠానికి అత్యవ సరం!

**తాజాగా హిల్లరీ :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రజల ఓట్లు ఎక్కువగా పడ్డా (పాపులర్ ఓటు).. ఎలక్టోరల్ కాలేజీలో దెబ్బతిని కొంతమంది అభ్యర్థులు అధ్యక్ష పీఠానికి దూరమయ్యెన సందర్భాలున్నాయి. ఇలాంటి ఉదంతం 1824లో మొదటిసారి చోటుచేసుకుంది. జాన్ క్విన్సీ ఆడమ్స్‌కు ఎక్కువ ఓట్లు వచ్చినా (పాపులర్ ఓటు గెల్చుకున్నా) .. ఆయనకు అధ్యక్ష పీఠం దక్కలేదు. 2000 సంవత్సరంలో అల్ గోర్‌కు,2016లో హిల్లరీ క్లింటన్‌కూ ఇదే పరిస్థితి ఎదురైంది. అల్‌గోర్‌కు జార్జ్ బుష్‌కంటే 5లక్షలకుపైగా ఓట్లు వచ్చినా ఓడిపోయారు. 2016లో ట్రంప్‌కంటే హిల్లరీ క్లింటన్‌కు 30 లక్షల ఓట్లు ఎక్కువ వచ్చాయి. కానీ.ఎలక్టోరల్ కాలేజీకి అవసరమైనన్ని రాలేదు.

**వేయాలని ఏమీ లేదు... :** ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు.. తమ రాష్ట్రాల్లోని ఓటర్ల అభీష్టానికి అనుగుణంగానే అధ్యక్ష ఎన్నికలో ఓటేయాలన్న రాజ్యాంగ నిబంధనేదీ లేదు. అంటే కాలిఫోర్నియా నుంచి 54 మంది డెమోక్రాటిక్ పార్టీ ఎలక్టర్లంతా కమలా హారిస్‌కే కచ్చితంగా ఓటు వేయాలని ఏమీ లేదు. అయితే వీరు 'నమ్మక ద్రోహానికి' పాల్పడటం చాలా అరుదు. దీనికితోడు నిర్దిష్ట పార్టీకే ఓటేస్తామని ఆ సభ్యులు ముందే ప్రకటిస్తారు. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఎవరైనా ఒకవేళ 'విశ్వాసాన్ని' వమ్ముచేస్తే వారిపై ఆయా రాష్ట్రాలు కఠిన శిక్ష విధించాలని అమెరికా సుప్రీంకోర్టు 2020లో ఆదేశించింది.

**టై అయితే..? :** అమెరికా అధ్యక్ష ఎన్నిక హోరాహోరాగా సాగుతున్న నేపథ్యంలో... ఎలక్టోరల్ కాలేజీలో ఒకవేళ ఇద్దరు అభ్యర్థులకూ 269 చొప్పున ఓట్లు వచ్చి.. టై అయితే పరిస్థితి ఏంటన్న ప్రశ్న ఉత్పన్నమవటం సహజం. 1824లో నలుగురు అభ్యర్థులకూ ఎలక్టోరల్ కాలేజీలో సమానంగా ఓట్లు వచ్చాయి. అలా ఎలక్టోరల్ కాలేజీ ద్వారా అభ్యర్థిని ఎంపిక చేయడం కుదరకపోతే అమెరికా రాజ్యాంగం ప్రకారం.. అధ్యక్షుడిని కాంగ్రెస్‌లోని దిగువ సభ (ప్రతినిధుల సభ) ఎన్నుకోవాలి. ఉపాధ్యక్షుడిని ఎగువ సభ (సెనెట్) ఎన్నుకుంటుంది.


**700 సార్లు విఫలయత్నం...:** అమెరికా అధ్యక్షుడిని ప్రజల పాపులర్ ఓటు ద్వారా ఎంపిక చేయాలా... కాంగ్రెస్ (పార్లమెంటు) ద్వారానా అనే చర్చలో భాగంగా... మధ్యేమార్గంగా ఈ ఎలక్టోరల్ కాలేజీ పద్ధతి ఆవిర్భవించింది. అన్ని రాష్ట్రాల, అమెరికా ప్రజల ప్రయోజనాల మధ్య సమతూకం ఉండాలన్న అమెరికా రాజ్యాంగ నిర్మాతలు 1787లో ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. దీన్ని మార్చాలని, రద్దుచేయాలని ఇప్పటిదాకా దాదాపు 700సార్లు ప్రయత్నించినా అవి ఫలించలేదు.

# పెళ్లి చేసుకోలేదు.. ప్రపంచాన్ని గెలిచారు..వీళ్లు మాములోళ్లు కాదు బాసూ!

అమరావతి: అందరూ పెళ్ళి చేసుకోవాల్సిందేనా..? చేసుకోకపోతే కొంపలేమైనా మునిగిపోతాయా.. చేసుకోకుండా ఎవరూ ఉండడంలేదా? పెళ్ళి కేవలం జీవితంలో భాగమే కదా..మరేందుకీ గోలా.. అదేదో దివ్యకారమైనట్టు ఒకటే నసా.. ఇది చాలా మంది పెళ్ళి కానీ వాళ్లు చెప్పే డైలాగులు. నిజానికి ఇందులో చాలా వరకు నిజమే ఉంది. పెళ్ళి చేసుకోవడమనేది వ్యక్తిగత విషయం.. పెళ్ళి చేసుకోకుండా మన చుట్టూ కనిపించేవారు తక్కువే ఉండొచ్చు కానీ ఓవరాల్గా చూస్తే ప్రపంచాన్ని గెలిచిన చాలామందికి పెళ్ళి కాలేదు. రతన్ టాటా అయినా, అబ్దుల్ కలాం అయినా, గానా కోకిల లతా అయినా పెళ్ళి చేసుకోలేదు. ఆఖరికి మాజీ ప్రధాని వాజ్పెయి కూడా పెళ్ళి లేకుండానే జీవితాన్ని గడిపారు. అది కూడా ఎంతో ఆనందంగా.. సక్సెస్ఫుల్గా..! పెళ్ళి చేసుకోకుండా జీవితం అంతా గడిపి ఎక్కువ మంది మనసుల దోచుకున్న ప్రముఖుల వివరాలు తెలుసుకుందాం!

**అబ్దుల్ కలాం..:** భారతదేశంలోనే కాదు ప్రపంచంలో ఈయన తెలియని వారు ఎక్కువ మంది ఉండరు. అబ్దుల్ కలాం అంటే ఒక స్ఫూర్తి శిఖరం. పరిణతి సాధించిన అరుదైన వ్యక్తిత్వం ఆయన సొంతం. దేశ అణు, శాస్త్రీయ రంగాలకు సరికొత్త మార్గనిర్దేశనం చేసిన దార్శనికుడు, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం. మిస్సైల్ మాన్ పిలవబడే కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి మరియు వాహన ప్రయోగ టెక్నాలజీ అభివృద్ధికి కృషిచేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్-%××% అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక మరియు రాజకీయ పాత్ర పోషించారు. ఇస్రో యొక్క మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనంప్రయోగానికి డైరెక్టర్గా పనిచేసారు కలాం. 1980లో ఈ వాహనం రోహిణి ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా చేర్చింది. భారత దేశపు మూడు అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ భూషణ్ , పద్మ విభూషణ్,భారత రత్నలతో పాటు నలభై విశ్వవిద్యాలయాలనుంచి గౌరవ డాక్టరేట్లు, పొందిన వ్యక్తి డా. కలామ్. జూలై 18, 2002న కలామ్ బ్రహ్మాండమైన ఆధిక్యతతో (90% పైగా ఓట్లతో) భారత రాష్ట్రపతిగా ఎన్నికై, జూలై 25న పదవీ స్వీకారం చేశారు.

**వాజ్పేయ్..:** భారత మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్పేయ్. భారత రాజకీయాల్లో అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారు. భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన తొలి నాయకుడు. కేంద్ర మంత్రిగా, ప్రధానిగా ఆయన చేసిన కాలంలో అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. హిందీ, ఇంగ్లీషు, సంస్కృతంలో అత్యంత ప్రతిభావంతుడైన వాజ్పేయ్ అనర్గళ ఉపన్యాసకుడు. చతురోక్తులతో సమ్మోహితులను చేయగల నేర్పి. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999లో 13వ లోక్సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. ఈయనను కూడా భారత ప్రభుత్వం భారతరత్నతో గౌరవించింది.



**లతా మంగేష్కర్..:** లతా మంగేష్కర్ 1947లో మజ్ బూర్ చిత్రంతో గాయనిగా ప్రస్థానం మొదలుపెట్టారు. లతా దాదాపు 980 సినిమాలకు పాటలు పాడారు. 36కి పైగా భారతీయ, విదేశీ భాషలలో 30 వేలకు పైగా పాటలు పాడారు. ఆమె నాలుగు సినిమాలకు నిర్మాతగానూ వ్యవహరించారు. అత్యధిక పాటలు పాడి గిన్నిస్ రికార్డులోకెక్కారు. 1948 నుంచి 1978 మధ్యాకాలంలో 30 వేల పాటలు పాడిన ఏకైక గాయనిగా చరిత్ర సృష్టించారు. దశాబ్దాలు గడిచినా మాధుర్యం తరగని స్వరం ఆమె సొంతం. సంగీత సాగరాన్ని మధించిన భారత కోకిల లతా మంగేష్కర్. ఆమె జీవిత ప్రయాణం ఎందరో భావి గాయకులకు ఆచరణీయం, స్ఫూర్తి దాయకం. గానకోకిల అనే బిరుదును సొంతం చేసుకున్నారు. 1969లో పద్మభూషణ్, 1999లో పద్మవిభూషణ్, 2001లో భారతరత్న పురాస్కారాలతో భారత ప్రభుత్వం ఆమెను సత్కరించింది.

**రతన్ టాటా..:** 1937 డిసెంబర్ 28 న ముంబైలో జన్మించారు. పార్సీ జొరాస్ట్రియన్ కుటుంబంలో ఆయన పుట్టారు. భారత దేశ ప్రముఖ పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందారు. 1990 నుండి 2012 వరకు టాటా గ్రూప్ కి ఛైర్మన్ గా ఉన్నారు. అక్టోబర్ 2016 నుండి ఫిబ్రవరి 2017 వరకు టాటా గ్రూప్ కు తాత్కాలిక ఛైర్మన్ గా వ్యవహరించారు. చనిపోయేంత వరకూ టాటా ఛారిటబుల్ ట్రస్టులకు అధిపతిగా రతన్ టాటా వ్యవహరించారు. టాటా సన్స్ బాధ్యతలు తీసుకోక ముందు టాటా గ్రూప్ కంపెనీ అయి టాటా ఇండస్ట్రీలో అసిస్టెంట్గా పనిచేశారు. ఆ తర్వాత కొన్ని నెలలపాటు జంషెడ్పూర్లోని టాటా ప్లాంట్లో శిక్షణ తీసుకున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత, రతన్ టాటా గ్రూప్ బాధ్యతలను తీసుకున్నారు. నానో కార్ రతన్ టాటా కలల కార్ అని చెబుతారు ఆయన ఇచ్చిన ఐడియాల ప్రకారమే దానిని తయారు చేశారు. అతి తక్కువ ధరకే లభించిన నానో కార్స్ కొన్నేళ్ళు ఇండియన్ మార్కెట్లో తెగ సేల్స్ అయ్యాయి. తరువాత నానో కార్ ప్రొడక్షన్ ఆపేశారు. అయితే ఇప్పుడు దాని అప్డేటెడ్ వెర్షన్ నానో ఈవీలను మార్కెట్లోకి తీసకురానున్నారని తెలుస్తోంది. దేశ అత్యున్నత పౌర పురస్కారాలు పద్మవిభూషణ్ (2008), పద్మభూషణ్ (2000) లను అందుకున్నారు.

# విధులకు డుమ్మా కొడితే.. వెంటనే షోకాజ్ నోటీసు



అమరావతి: విధులకు అనధికారికంగా గైర్హాజరయ్యే వైద్యులు, సిబ్బందికీ వెంటనే సంజాయిషీ నోటీసులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ ఆదేశించారు.రాష్ట్ర సచివాలయంలో గురువారం వైద్య ఆరోగ్య సిబ్బంది హాజరు తీరుపై ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేసే వారు సకాలంలో విధులకు రాకపోయినా, ముందుగానే వెళ్లిపోయినా ఆ ప్రభావం వైద్య సేవలపై ఉంటుందన్నారు. 'హాజరు నమోదులో మార్పులు తీసుకొచ్చి...విధులకు సకాలంలో రానివారికి.. ఆటోమేటిక్గా సంజాయిషీ నోటీసు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఒకరోజు వేతనాన్ని కోతపెట్టి ఇతర క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవాలి' అని ఉన్నతాధికారులను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.

# శుభవార్త చెప్పిన ఏపీ సర్కార్.. తక్కువ ధరకే వంట నూనె..




అమరావతి : పండుగ సమయంలో ఒక్కసారిగా పెరిగిపోయాయి వంట నూనెల ధరలు.. ఇదే సమయంలో కూరగాయల ధరలు కూడా పైపైకి చేరుతున్నాయి.. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది..పెరిగిన వంట నూనెల ధరలతో ఇబ్బంది పడుతోన్న ప్రజలకు తక్కువ ధరకే వంట నూనెలు అందిస్తోంది.. ఇవాళ్టి నుంచి వంట నూనె ధరలు తగ్గించి అమ్మాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.. కిలో పామాయిల్ రూ. 110, సన్ ఫ్లవర్ నూనె రూ.124కే విక్రయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.. రాష్ట్రంలో వంటనూనెల అమ్మకంలో వ్యత్యాసం లేకుండా ఒకే ధరకు అమ్మకం జరపాలని నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం.. ఈ మేరకు వంట నూనె సప్లయర్లు, డిస్ట్రిబ్యూటర్లను మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు.. దీనికి సుముఖత వ్యక్తం చేశారు డీలర్లు, సప్లయర్లు.కాగా, పండుగల వేళ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చిన విషయం విదితమే.. వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతం వరకు పెంచేయడంతో.. సన్‌ఫ్లవర్, సోయాబీన్, రిఫైన్డ్ పామాయిల్‌పై ఇంపోర్ట్ టాక్స్ 12.5 శాతం నుంచి 32.5 శాతానికి చేరింది. అయితే, దేశంలో నూనె గింజల ధరలు క్షీణిస్తున్న నేపథ్యంలో రైతులను ఆదుకొనేందకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్రం ప్రకటించింది. కానీ, ఇంపోర్ట్ టాక్స్ పెంపుతో వంట నూనెల ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగిపోయాయి.. అన్ని రకాల వంట నూనెల ధరలు లీటర్‌పై ఒకసారిగా రూ.15-20 వరకు పెరిగాయి. ఈ నేపథ్యంలో.. తగ్గింపు ధరలకు వంట నూనెలు అందించేలా చర్యలు చేపట్టింది ప్రభుత్వం..ఈ నేపథ్యంలో.. వంట నూనెల ధరలకు పౌరసరఫరాల శాఖ కళ్లెం వేసేందుకు చర్యలకు దిగింది.. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఒకే రకమైన ధరల్ని అమలు చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.. వంటనూనె అమ్మకాల్లో వ్యత్యాసం లేకుండా ఒకే ధరకు అందించాలని స్పష్టం చేసింది.. వంట నూనెల సప్లయర్స్, డిస్ట్రిబ్యూటర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మెంబర్స్ మరియు వర్తకులతో సమావేశం నిర్వహించిన మంత్రి నాదెండ్ల మనోహర్.. ప్రతి రేషన్ కార్డుపై రిఫైండ్ ఆయిల్‌ను గరిష్టంగా రూ.124కు, పామాయిల్‌ను రూ.110కు విక్రయించాలని నిర్ణయించారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డుపై నెలకు సరిపడా వంట నూనెను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు..

# కుల గణనలో తప్పేమీ లేదు: ఏపీ సీఎం చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా కుల గణనకు మద్దతు పలికారు. కుల గణన నిర్వహించడంలో తప్పేమీ లేదని ఆయన అన్నారు. కుల గణనను సమర్థించినప్పటికీ పేదరికమే అతిపెద్ద సమస్య అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.మీరు బలహీన వర్గానికి చెందినవారైనా, మీ దగ్గర డబ్బున్నా సమాజం మిమ్మల్ని గౌరవిస్తుంది. మీరు అగ్రకులానికి చెందినవారైతే.. డబ్బు లేకపోతే, మిమ్మల్ని ఎవరూ గౌరవించరు. సంపద అనేది పెద్ద లెవెల్లర్. అక్కడే మీరు సమతుల్యతను కనుగొనాలన్నారు.కుల గణన అంశాన్ని మొదట బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ లేవనెత్తారు. లోక్ సభ ఎన్నికల సమయంలో కుల గణన ప్రధాన అంశంగా మారింది. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ఈ అంశాన్ని తీసుకురాగా.. దేశవ్యాప్తంగా కుల సర్వే నిర్వహించాలని రాహుల్ గాంధీ కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ లబ్ది కోసం కులాన్ని వాడుకుంటోందని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. ముస్లింల కులాల గురించి కాంగ్రెస్ మాట్లాడటం లేదని, కేవలం హిందువులను మాత్రమే విడగొట్టాలనుకుంటోందని ఆయన అన్నారు.హిందువుల్లోని ఒక కులం మరో కులంపై పోరాడేలా చేయడమే కాంగ్రెస్ విధానమన్నారు. హిందువులు ఎంతగా చీలిపోతే అంత లాభం చేకూరుతుందని కాంగ్రెస్ కు తెలుసు అన్నారు. హిందూ సమాజాన్ని ఎలాగైనా అగ్నికి ఆహుతి చేయాలని.. తద్వారా రాజకీయ లబ్ది పొందాలని కాంగ్రెస్ భావిస్తోందన్నారు. భారత్ లో ఎక్కడ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ ఈ ఫార్ములాను వర్తింపజేస్తుందన్నారు.ప్రతిపక్షాలే కాదు.. కొన్ని బీజేపీ మిత్రపక్షాలు కూడా కుల సర్వేకు మద్దతు పలికాయి. కేంద్రమంత్రులు, బీజేపీ మిత్రపక్షాలు చిరాగ్ పవన్, అనుప్రియా పటేల్ కూడా మద్దతు తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలో లోక్సభ ఫలితాలు వెలువడిన తర్వాత ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ కూడా ఈ సమస్యను పరిష్కరించడానికి కుల గణన చేయాలని అన్నారు. ప్రతి సామాజికవర్గం తమ సంఖ్య పెరిగిందని చెబుతోందని.. కాబట్టి ఎవరు ఎక్కడ ఉన్నారో తెలుసుకోవడానికి సర్వే చేయాలని ఆయన అన్నారు.

# 20 స్థానాల్లో ఈవీఎంలకు సీల్ వేయండి



ఢిల్లీ: కౌంటింగ్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ పూర్తయ్యే వరకు హర్యానాలోని 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం)ను సీల్ చేయాలని కాంగ్రెస్ ఎన్నికల సంఘాన్ని (ఈసీ) కోరింది.హర్యానాలో 90 మంది సభ్యులున్న అసెంబ్లీలో బీజేపీ 48 స్థానాల్లో విజయం సాధించిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 37 సీట్లు గెలుచుకున్న విషయం విదితమే. మంగళవారం వెలువడిన ఫలితాల తర్వాత కాంగ్రెస్ నాయకులు పవన్ ఖేరా, జైరాం రమేష్ మాట్లాడుతూ.. ఓట్ల లెక్కింపు ప్రక్రియ, అనేక జిల్లాల్లో ఈవీఎంల పనితీరుకు సంబంధించిన 'తీవ్రమైన సమస్యలను' ఉటంకిస్తూ.. ఫలితాలు దానికి ఆమోదయోగ్యం కాదన్నారు. బీజేపీ గెలిచిన హిసార్, మహేంద్రగఢ్, పానిపట్ నియోజకవర్గాల నుంచి 99 శాతం బ్యాటరీ లెవెల్స్ ఉన్న ఈవీఎంలపై పార్టీకి ఫిర్యాదులు అందాయని ఖేరా ఆరోపించారు. యూనిట్లు 60 శాతం నుంచి 70 శాతం వరకు బ్యాటరీ స్థాయిలను కలిగి ఉన్న చోట కాంగ్రెస్ గెలిచిందని ఆయన వివరించారు.అయితే, ఎన్నికల సంఘం కాంగ్రెస్ ప్రకటనలను తోసిపుచ్చింది. దేశ ప్రజాస్వామ్య వారసత్వంలో ఇది ఎన్నడూ వినలేదని పేర్కొన్నది. ఈ మేరకు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాసింది. అనంతరం బుధవారం ఖేరా, రమేశ్, కేసీ వేణుగోపాల్, అశోక్ గెహ్లాట్, అజరు మాకెన్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపీందర్ సింగ్ హుడాలతో కూడిన కాంగ్రెస్ నేతల బృందం న్యూఢిల్లీలో ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమై అక్రమాలపై మెమోరాండం సమర్పించింది. రాబోయే 48 గంటల్లో మేము ఈసీకి మరికొన్ని ఫిర్యాదులను అందిస్తామని ఆయన అన్నారు.

# బీఈ, బీటెక్.. రెండూ ఇంజినీరింగ్ డిగ్రీలే.. అయినా రెండింటి మధ్య తేడా ఉంది.. అదేమిటంటే..?




అమరావతి : ఇంజినీరింగ్ సంబంధిత డిగ్రీల విషయానికి వస్తే దేశంలో మనకు చేసేందుకు రెండు రకాల డిగ్రీలు అందుబాటులో ఉన్నాయి. కొన్ని యూనివర్సిటీలు లేదా కాలేజీలు బీఈ కోర్సులను ఆఫర్ చేస్తే కొన్ని బీటెక్ కోర్సులను అందిస్తున్నాయి.కొన్ని ఇనిస్టిట్యూట్‌లలో బీఈ, బీటెక్ రెండు రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అయితే ఇంజినీరింగ్‌లో ఉన్న ఈ రెండు డిగ్రీలను చూసి సాధారణంగానే చాలా మంది కన్ఫ్యూజ్ అవుతుంటారు. ఈ రెండు డిగ్రీలు ఇంజినీరింగ్‌వే అయితే మరి రెండు డిగ్రీలను వేర్వేరుగా ఎందుకు అందిస్తున్నారు..? అసలు బీఈ కోర్సుకి, బీటెక్ కోర్సుకి మధ్య తేడాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.బీఈ అంటే బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ అని, బీటెక్ అంటే బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ అని చాలా మందికి తెలుసు. అయితే బీఈ చదివే వారికి థియరీ నాలెడ్జ్‌కు చెందిన సబ్జెక్టులను ఎక్కువగా బోధిస్తారు. బీఈ కోర్సులో ప్రాక్టికల్ కంటే థియరీని ఎక్కువగా చెప్తారు. బీఈ కోర్సుల్లో సిలబస్ జనరల్‌గా చాలా అరుదుగా మారుతుంది. ఇక బీటెక్‌లో థియరీ కన్నా ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను ఎక్కువగా బోధిస్తారు. ఆయా అంశాల పట్ల టెక్నికల్ గా అవగాహన ఎక్కువగా కల్పిస్తారు. ఇలా ఈ రెండు డిగ్రీల మధ్య తేడాలు ఉంటాయి. అయితే బీటెక్ డిగ్రీ సిలబస్ తరచూ మారుతుంటుంది.ఇక బీఈ లేదా బీటెక్ ఏది చదివినా సరే ఇంజినీరింగ్ పూర్తి చేశాడనే అంటారు. రెండూ సమాన డిగ్రీలే. రెండింటిలోనూ 8 సెమిస్టర్లు ఉంటాయి. అయితే బీఈ లేదా బీటెక్.. అనేది మంచి ఇనిస్టిట్యూట్‌లో చదివితే శాలరీ ప్యాకేజ్ అద్భుతంగా ఉంటుంది. బిట్స్ పిలానీ, ఐఐటీ వంటి ఇనిస్టిట్యూట్లలో చదివే విద్యార్థులను ఫారిన్ కంపెనీలు లక్షల రూపాయల ప్యాకేజీలతో ఎగరేసుకుపోతుంటాయి. ఈమధ్యే ప్రయాగ్‌రాజ్ ట్రిపుల్ ఐటీలో బీటెక్ చదివిన ఓ స్టూడెంట్‌కు న్యూయార్క్‌కు చెందిన ఓ కంపెనీ ఏకంగా రూ.1.02 కోట్ల ప్యాకేజీ ఇచ్చి ఉద్యోగంలోకి తీసుకుంది. అలాగే మరో 6 మంది విద్యార్థులకు రూ.85 లక్షల చొప్పున ప్యాకేజీలను ఇచ్చి పలు కంపెనీలు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో సెలెక్ట్ చేశాయి. ఇలా మంచి ఇనిస్టిట్యూట్‌లో బీఈ లేదా బీటెక్ పూర్తి చేస్తే మంచి జాబ్ సాధించవచ్చు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# మద్యం షాపులకు సెప్టెంబర్ 14న డ్రా తీయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- పెద్దఅమిరం నిర్మలాదేవి కళ్యాణ మండపంలో మద్యం షాపులు డ్రా కు ఏర్పాట్లు...
- అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి డ్రా ప్రక్రియను విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం, రాయల్ జర్నలిజం అక్టోబర్ 11: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీలో భాగంగా మద్యం దుకాణాలకు లాటరీ నిర్వహణను నిబంధనల మేరకు పటిష్టవంతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నగరాన్ని సంబంధిత అధికారుల ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మద్యం షాపుల డ్రా ప్రక్రియపై ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అక్టోబర్ 14న పెద్ద అమిరం నిర్మలాదేవి కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన మద్యం షాపుల డ్రా ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పటు తోపాటు, ట్రాఫిక్ నియంత్రణకు, పార్కింగ్ కు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరా లో అంతరాంగం లేకుండా ముందస్తుగా జనరేటర్ లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రా జరిగే ప్రాంతంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలను, త్రాగునీటి ఏర్పాట్లకు ఆదేశించారు. డబ్బులు లెక్కించడానికే అవసరమైన లెక్కింపు మిషన్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. అక్టోబరు 12, 13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, 14వ తేదీ మద్యం షాపుల కోసం లాటరీ తీయడం జరుగుతుందని తెలిపారు. అదే రోజు కేటాయింపు ప్రకియను పూర్తి చేస్తామని, అక్టోబరు 16 వ తేదీ నుండి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రవేటు మద్యం షాపులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని 175 మద్యం షాపులకు శుక్రవారం సాయంత్రం నాటికి సుమారు 4,400 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. మద్యం షాపుల దరఖాస్తుకు అన్ లైన్ తో సహా అన్ని విధానాలలో 11వ తేదీ రాత్రి 7.00 గంటలలోపు దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు. ప్రతి దరఖాస్తుదారునికి లాటరీ నిర్వహించే ప్రదేశం, సమయం వివరాలు వారి మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. మద్యం షాపుల డ్రా ప్రక్రియను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి డా. ఆర్.ఎస్. కుమారేశ్వరన్, డిపో మేనేజర్ రంగా రెడ్డి, సహాయ ఎక్సైజ్ అధికారి ప్రసాద్ రెడ్డి, డిఎస్పి ఆర్.జి.జయ సూర్య, జిల్లా గణాంక శాఖ అధికారి ఏ.గణేష్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలు అభివృద్ధి లక్ష్యంగా ..పల్లె పండుగ..



సీతానగరం,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 11:రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండల ఎంపిడివో కార్యాలయం లో శుక్రవారం రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల ఎంపిడివో అలాగే ఇతర అధికారులతో ఈ నెల 14 వ తారీకు నుండి చేపట్టబోయే పల్లె పండుగ కార్యక్రమం గురించి సమీక్ష సమావేశం నిర్వహించి. పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టబోయే పలు రకాల పనుల గురించి చర్చించి పలు రకాల సూచనలు తెలియపరచి రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గత వైస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో డ్రైనేజి లు, సిసి రోడ్లు, ఇంకా చాలా పనులు పెండింగ్ లో పెట్టిందని, స్మశానాలకు వెళ్లే దారి ఇలా పలు రకాల పనులను గాలికి వదిలేసిందని. ఈ సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామంలో అత్యవసర పనులను ప్రారంభించే విధం గౌ. ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుండి 17 కోట్ల రూపాయలతో ప్రతీ గ్రామంలో పనులను ప్రారంభిస్తున్నామని తెలియజేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ . ఈ పల్లె పండుగ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం ,బీజేపీ పార్టీ నాయకులు గ్రామాల్లో జరుగుతున్నా పనులను దగ్గరుండి పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె ప్రజల అవసరాలు తీర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## శాసనసభ్యులు నల్లమిల్లి



అనపర్తి ,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 11: పల్లె ప్రజల అవసరాలు తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారంఅనపర్తి మండలం మహేంద్రవాడ, రామవరం గ్రామంలో సుమారు 42 లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నుండి 21వ తారీకు వరకు పల్లి పండగ వారోత్సవాలు నిర్వహించాలని కూటం ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. అయితే అనపర్తి నియోజకవర్గం లో రెండు రోజులు ముందుగా మొదలు పెట్టాలని కూటం నేతలు కోరారు అన్నారు. గత ప్రభుత్వం పల్లెల్లో పట్నంలో రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించినప్పటికీ నిధులుపక్కదారి పట్టించరాని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పల్లెలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అనపర్తి నియోజకవర్గానికి 14.5 కోట్ల రూపాయల నిధులు కేటాయించారని అన్నారు. శుక్రవారం మహేంద్రవాడ లో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన ప్రారంభించమని అన్నారు. రాబోవు ఐదు సంవత్సరాలు కాలంలో పెద్ద ఎత్తున రోడ్లు డ్రైవ్ లో నిర్మాణం చేపడతామన్నారు. ఎన్నికల ముందు ఏవైతే సూపర్ సిక్స్ హామీలు ఇచ్చాము అవన్నీ అమలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలోటిడిపి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొవ్వూరు శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను ) సిర్పపల్లి నాగేశ్వరరావు, వెంకట్రామారెడ్డి, కోణాల వెంకటరెడ్డి, వెలగల నారాయణరెడ్డి, సత్తి సతీష్ రెడ్డి,తాడి చిన్నారెడ్డి, శివారెడ్డి తోపాటు మండలంలోని టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరో రెండు అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధం

## రెండు,మూడు రోజుల్లో షెడ్యూల్..



అమరావతి: తాజాగా హర్యానా, జమ్మూ-కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసి ఫలితాలు కూడా వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివర్లో గడువు ముగియబోతున్న మరో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ సిద్ధమవుతోంది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ, సమస్యాత్మక పరిస్థితులపై అధ్యయనం చేసిన ఈసీ.. దసరా పండుగ కారణంగా షెడ్యూల్ ప్రకటన ఆలస్యం చేసింది. దీంతో రెండు, మూడు రోజుల్లో ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్స్ విడుదల కానున్నాయి. మహారాష్ట్రతో పాటు జార్ఖండ్ అసెంబ్లీల గడువు ముగియనున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణకు ఈసీ సిద్ధమవుతోంది. ఇప్పటికే ఓటర్ల జాబితాల సవరణతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితుల్ని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్న ఈసీ త్వరలో షెడ్యూల్ విడుదల చేయబోతోంది. ఇప్పటికే హర్యానా, జమ్మూ-కశ్మీర్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో జార్ఖండ్ తో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ కూడా సోమవారం విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్ లో సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నందున అసెంబ్లీ ఎన్నికల్ని రెండు దశల్లో నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. నవంబర్ 15న జార్ఖండ్ ఆవిర్భావ దినోత్సవం ఉంది.

# దెందులూరు ఎస్సైగా శివాజీ



దెందులూరు , రాయల్ జర్నలిజం అక్టోబర్ 11: దెందులూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఆర్ శివాజీ బాధ్యతలు చేపట్టనున్నారు .దెందు లూరు ఎస్ఐ గా పనిచేస్తున్న ఎస్ఐ స్వామి రిలీవ్ అయ్యారు. రాజమండ్రిలో పనిచేస్తున్న ఎస్సై ఆర్ శివాజీ నీ జిల్లా ఎస్పీ దెందులూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నియమించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ఐ శివాజీకి బొకేలు అందజేసి స్వాగతం పలికారు. బాదంపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బాదంపూడి రమేష్ బాబు. దెందులూరు మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సంపంగి వేణుగోపాల తిలక్. దోసపాడు గ్రామ టిడిపి నాయకులు గోరింక యేసోబు. మేడూరి వెంకటేశ్వరరావు బొల్లె రాము. నేరుసు గంగరాజు. కొవ్వలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కసుకుర్తి రామకృష్ణ. తోపాటు దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మండూరి బుజ్జి గోపాల్ తో పాటు పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు ఎస్ఐ శివాజీ కి శుభాకాంక్షలు తెలిపారు

# అన్ని శక్తులను పారద్రోలడానికి కూటమి ప్రభుత్వానికి అమ్మవారు శక్తిని ప్రసాదించాలి

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ యువ నేత, ఏఎంసి మాజీ ఛైర్మన్ పూజారి నిరంజన్



ఏలూరు,, రాయల్ జర్నలిజం, అక్టోబర్ 11:కూటమి ప్రభుత్వం 100 రోజుల సంబరాలనుదసరా పండుగ రోజున జరుపుకునేందుకు ఆ....అమ్మవారే ఆశీస్సులు అందజేశారని, ఈ అయిదు సంవత్సరాలు కూడా అమ్మవారి ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి ఉండాలని టీడీపీ యువ నేత, ఏఎంసి మాజీ ఛైర్మన్ పూజారి నిరంజన్ ఆకాంక్షించారు. విజయదశమి పండుగ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో భాగస్వాములైన ప్రధాని నరేంద్ర మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత నారా లోకేష్, ఏలూరు యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే బడేటి చంటిలకు..... పార్టీ గెలుపునకు, రాష్ట్ర భవిష్యత్తు మారటానికి అహర్నిశలు కష్టపడిన తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులకు, కార్యకర్తలకు మహిళా సోదరీమణులకు, యావత్ ప్రజానీకానికి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆ.... అమ్మ వారి ఆశీస్సులతో నూతన ప్రభుత్వం ఏర్పడిందని... అదే ఆశీస్సులతో మనం వంద రోజుల సంబరాలను దసరా రోజున జరుపుకునే ఆశీస్సులు అమ్మవారు ఇచ్చారు కాబట్టి... ఆ అమ్మవారి ఆశీస్సులు 365 రోజులు అలాగే ఈ ఐదు సంవత్సరాలు కూడా అందరిపై ఉండి.. ఈ ప్రభుత్వం చక్కగా ప్రజల శ్రేయస్సు కోరుతూ పేద ప్రజలకు అండగా వుంటుండాలని కోరారు. ఈ నవరాత్రులు కూడా అన్ని వేషధారణలతో అందరినీ ఆదుకునే అమ్మవారు అన్ని రకాల శక్తులను పారద్రోలడానికి.. ఈ ప్రభుత్వానికి అటువంటి శక్తిని అమ్మవారు ఇవ్వాలని... ఆ దుర్గమ్మ ఆంధ్రప్రదేశ్ తో పాటు భారతదేశానికి, యావత్ ప్రజానీకానికి చల్లని ఆశీస్సులు కల్పించాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బడేటి చంటి కార్యాలయం తరఫున నిరంజన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# చౌక ధరల వంటనూనె విక్రయ కేంద్రాన్ని వినియోగించుకోండి

## దెందులూరు శాసనసభ్యులు చింతమనేని..



దెందులూరు , రాయల్ జర్నలిజం అక్టోబర్ 11:ప్రజలకు ఇబ్బంది కలక్కుండా ఇంట్లో అత్యవసర సరుకులు వంట నూనె ధరలు పెరిగిన నేపథ్యంలో వారికి సబ్సిడీపై వంట నూనెను అందించేందుకు వినియోగదారుల వ్యవహారాలు మరియు ఆహార పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చౌక ధరల వంట నూనెల విక్రయించే కేంద్రాలను వినియోగించుకోవాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు శుక్రవారం దెందులూరు నియోజకవర్గం ముఖ్య కేంద్రం దెందులూరు గ్రామంలో శ్రీ బాలాజీ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలతో చౌకు ధరలకు వంటనూనెల విక్రయించే కేంద్రాన్ని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ. ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం. క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. టిడిపి నేత సంపంగి వేణుగోపాల తిలక్. బీసీ సెల్ నాయకులు కొలుసు నాని. టిడిపి నేత షేక్ జహీర్ అహ్మద్. గ్రామ టిడిపి అధ్యక్షుడు ఇప్పిలి వెంకటేశ్వరరావు లతో కలిసి చింతమనేని ప్రభాకర్ ధరల వంటనూనె ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణపురం గ్రామానికి చెందిన టిడిపి నేత కలపాల చంద్రశేఖర్ బుజ్జి. విద్యా విభాగం ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు పెనుబోయిన మహేష్ యాదవ్. పంచాయతీ వార్డ్ మెంబర్ బూర్లే బాలకృష్ణ బాలు. దాసే శ్రీను. దెందులూరు తాసిల్దార్ సుమతి ఎంపీడీవో శ్రీదేవి శ్రీ బాలాజీ ట్రేడర్స్ చైర్మన్ మరియు డీలర్ ఎస్ హనుమంతరావు. తదితరులు పాల్గొన్నారు

# దేశ ప్రగతి బిజెపి తోనే సాధ్యం



మండపేట(రాయల్ జర్నలిజం) దేశ ప్రగతి కేవలం బిజెపి తోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణ రాజు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కె.వి.వి.సాయిరామ్ గృహం లో సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటుకూరి సూర్యనారాయణ రాజు హాజరై ప్రసంగించారు. ప్రతి ఆరేళ్ళకు బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రధాని మోడీ దేశాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఒకసారి బిజెపి అధికారం లోకి వచ్చిన రాష్ట్రాల్లో రెండు, మూడో సారి ప్రభుత్వాలు ఏర్పాటుచేస్తున్నమని పేర్కొన్నారు. హరియణ లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఘనత తమ పార్టీ కి దక్కుతుందని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీరు లో సైతం ఎపుడు రాని సీట్లు ఈ సారి వచ్చుయ్యాన్నారు. దేశ అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వారు బిజెపి లో చేరాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ, జిల్లా సభ్యత్వ నమోదు ప్రముఖ్ పాలూరి సత్యానందం, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ, చత్రాతి జానకి రాంబాబు, జిల్లా బిజెపి కార్యదర్శి గోడవర్తి రామచంద్రరావు చౌదరి, మండల అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వాణం




జీలుగుమిల్లి ,రాయల్ జర్నలిజం అక్టోబర్ 11: జీలుగుమిల్లి మండల అభివృద్ధి అధికారి కార్యాలయం లో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి ఎంపీడీవో కె. విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ కోర్స పోచమ్మ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ అంతర్జాతీయ బాలికల దినోత్సవం లో భాగంగా మారుతున్న కాలాన్ని కనుగొనగా మహిళలు ముఖ్యంగా బాలికలు అన్ని రంగాల్లో ప్రత్యేక గుర్తింపు పొందడానికి విద్యావంతులుగా మారాలని ప్రభుత్వం అందజేస్తున్న సహాయ సహకారాలను ప్రతి ఆడపిల్ల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కె విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికల అభ్యున్నతికి బాల్యవాహాలు అడ్డంకిగా మారుతున్నాయని సమస్యలను అధిగమించేందుకు ఐసిడిఎస్ వారి సహకారంతో బాలికలు శారీరకంగా మానసికంగా దృఢత్వం సాధించడంతోపాటు సుభ్రత మరియు ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు విద్య పట్ల బాలికలు ఉన్నత విద్య పట్ల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని తాటి యాకుల గూడెం గ్రామం నుండి ముగ్గురు బాలికలను పి అంకంపాలెం గ్రామం నుండి ఒక బాలిక కామయ్యపాలెం నుండి ఒక బాలికను గుర్తించి ఐదుగురుకు బాలికలను దుస్సాల తో సత్కరించారు గతంలో బాల్య వివాహాల నుండి బాలికలను రక్షించడం జరిగిందని వారు తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ద్వారా నేడు ఆ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఎస్. రాధాకృష్ణ, బుట్టాయిగూడెం ఐసిడిఎస్ సి డి పి ఓ తులసి, జీలుగుమిల్లి ఐసిడిఎస్ సూపర్వైజర్ వి. లక్ష్మీ దేవమ్మ, కామయ్యపాలెం ఐసిడిఎస్ సూపర్వైజర్ కే. వెంకయ్యమ్మ, విద్యార్థిని తల్లిదండ్రులు మాములు పాల్గొన్నారు

# Rona Wilson's Letter Reveals Plot To End Modi Raj In 'Rajiv Gandhi Type Incident'



Republic Media Network has accessed an alleged letter purportedly written by Rona Wilson, one of the accused in the Bhima Koregaon case, to Prakash, a member of the Maoist Central Committee.The letter, dated 2017, begins with "Red Salutes" to comrade Prakash and goes on to propose a "Rajiv Gandhi-type incident" to "end Modi raj."The letter suggests that the Maoist group was working to strengthen ties with like-minded organizations, political parties, and minority representatives across the country. The letter also voices discomfort with the Modi-led Hindu regime, noting that "Modi has successfully established BJP govt in more than 15 states despite big defeats like Bihar and West Bengal."Wilson expresses concern that if Modi's momentum continues, it will spell significant trouble for the party. Towards the end, the letter acknowledges the risks involved, admitting that the plan to "target his (Modi's) road shows sounds suicidal and there is a good chance that we might fail."However, Wilson still urges the party and the central committee to consider the proposal, arguing that the "survival of the party is supreme to all sacrifices."Beyond the conspiracy to assassinate PM Narendra Modi , the letter allegedly reveals Rona Wilson, along with Vernon Gonsalves, Arun Ferreira, who are all the accused in Bhima Koregaon case, expressing concerns about the "two line struggle that is taking shape on the urban front."It also details intentions to provide legal aid for former Delhi University professor G.N. Saibaba, who is under legal scrutiny for alleged Maoist ties and involvement in activities considered acts of war against the nation. The letter also outlines a coordinated effort by communist-leaning groups to organize programs and protests aimed at swaying public opinion in their favor. In one of the most explosive revelations, it mentions an alleged meeting and the exchange of Rs 8 crore for the annual supply of M4 rifles with 400,000 rounds of ammunition. PM Modi has frequently condemned political parties for fostering the urban Naxal mindset in India. This alleged letter serves as a stark example of how such groups can pose a severe threat to India's national security, sovereignty, and integrity.

**Who is Rona Wilson?**

Rona Wilson, activist, is an accused in the Bhima Koregaon violence case, and was arrested by the investigating agencies in June 2018, under Unlawful Activities (Prevention) Act - UAPA for having alleged links with the Maoists.Further in August 2018, five more activists, including Varavara Rao, Arun Ferreira, Sudha Bharadwaj and Gautam Navlakha, were also arrested from various parts of the country over suspected Maoist links.Later in October 2020, the National Investigation Agency (NIA) in a 10,00-page charge sheet, named one Stan Swamy, a Jesuit priest and accused him of conspiring to bring together Dalit and Muslim forces to take on what he referred to as the 'fascist' government' at the Centre.NIA had also accused Swmay of being connected to the banned left-wing militant organisation, CPI (Maoist).The investigating agencies alleged that all the arrested activists had links with the Maoists, who backed Elgar Parishad event held in Pune on 31 December 2017, which further led to the Bhima Koregaon incident on January 1, 2018.A chargesheet was filed against 10 people and claimed that the December 31 Elgar Parishad event was organised by the banned CPI(Maoist), to mobilise Dalit groups and other organisations against the ruling regime.Agencies said that inciting speeches at the Elgar Paris had event provoked people whic h led to Bhima Koregaon viole nce.A police document clai med that activists were active members of banned CPI and there was also a plot to assassinate Prime Minister Narendra Modi.

## 'Don't just blame EVMs' ; Congress leader Rahul Gandhi rips apart Haryana leaders



NEW DELHI: The Congress leadership got back to their senses as they assessed not to blame the voting machine alone for the unexpected setback in Haryana.A fact-finding committee will be formed to study the failure.At a high-level meeting held on Thursday at Congress President Mallikarjun Kharge's residence to assess the election results, Opposition Leader Rahul Gandhi slammed the leaders of Haryana. Rahul Gandhi intervened when leaders started blaming the EVMs. Rahul blamed the in-party fighting that gave away a conducive terrain of Haryana. There are indications that an angry Rahul walked out of the meeting.The rebels and the group infighting within the party destroyed the chances of 12 seats in Haryana, a group reported. Concerns related to EVMs were also discussed. Rahul has asked the leaders for a detailed report on what happened on the voting day.Despite warnings from the high command, it is reported that senior congress leaders indulged in sectarian activities in Haryana. Former Chief Minister Bhupinder Singh Hooda's animosity with Kumari Selja hampered the election prospects. Hooda, Kumari Selja and Randeep Singh Surjewala did not attend the meeting. It is indicated that the three were not invited. Organization General Secretary K C Venugopal, Treasurer Ajay Maken and observer former Rajasthan Chief Minister Ashok Gehlot took part in the discussion.

## Cricketer Mohammed Siraj takes charge as Telangana DSP

Hyderabad: Cricketer Mohammed Siraj officially assumed the role of deputy superintendent of police (DSP) after reporting to the Director General of Police (DGP) in Telangana on Friday, October 11.This decision follows chief minister A Revanth Reddy's announcement that Mohammed Siraj would be granted a prestigious Group-I government post. The promise was fulfilled as Siraj assumed his duties today. Earlier, Revanth Reddy highlighted the state government's dedication to supporting sports and athletes, with plans to foster future talent.Aside from this, the Telangana government has allotted 600 sq yards of land at Road No 78, Jubilee Hills to the International cricketer after his feat in the ICC T20 World Cup.Mohammed Siraj, born on March 13, 1994, in Hyderabad, Telangana, is an Indian international cricketer known for his right-arm fast bowling. Growing up in a humble family, with his father being an auto-rickshaw driver, Siraj started playing club cricket at the age of 19 after first starting bowling aged 16, with a tennis ball. In his first match, he took 9 wickets for his uncle's team in the Hyderabad Cricket Association. Mohammed Siraj represents India and plays for Royal Challengers Bangalore in the Indian Premier League (IPL), and Hyderabad in domestic cricket.He was instrumental in India's 2023 Asia Cup victory, claiming 6/



21 in the final and earning Player of the Match. He was also part of the Indian team that won the 2024 T20 World Cup. Siraj has made significant strides in the IPL, including a historic achievement of bowling two consecutive maiden overs in 2020.

## Ratan Tata's 'awkward' reaction when Shantanu Naidu organised midnight birthday surprise for him

In his 2021 memoir 'I Came Upon a Lighthouse: A Short Memoir of Life with Ratan Tata,' Shantanu Naidu had described his mentor Ratan Tata as an "introvert" who hated public attention and large celebrations.Ratan Tata, legendary industrialist and noted philanthropist, died on October 9 after a brief hospitalisation. He was 86.Shantanu Naidu, 30, was considered to be Ratan Tata's right-hand man and closest aide. He was filmed leading the industrialist's hearse on a motorcycle yesterday, and was visibly emotional after the funeral.In his 2021 memoir, Shantanu Naidu provided an inside glimpse into the billionaire's life. One such incident he documented, he spoke about Ratan Tata's "awkward" reaction when he organised a midnight birthday surprise for him.



**Ratan Tata's awkward reaction**

Shantanu Naidu said that he had travelled with Ratan Tata to Hyderabad as his assistant to attend a high-profile wedding. The wedding happened to fall a day after the industrialist's birthday.Naidu had called their hotel ahead with a request to have two cupcakes and a candle ready at midnight. On the eve of Ratan Tata's birthday, Naidu and Vitin, one of Tata's "good friends" and part of his flight crew, sat chatting with him in his hotel room.Around 11 pm, Naidu and Vinit could see that Ratan Tata was getting sleepy. They kept up the chatter on some pretext or the other, determined to give him a midnight celebration. However, at 11.45 pm, Naidu "gave up" and confessed they had organised a midnight surprise.Naidu said that Ratan Tata was "visibly awkward" when the cupcakes were brought out. He even requested his two friends not to sing the birthday song - a request they refused.Shantanu Naidu explained that he had not organised a bigger birthday party as Ratan Tata was the kind of man who preferred "small and discreet" gatherings with a few close friends.

రాయల్ స్పోర్ట్స్




రాయల్ సినిమా

## డబ్ల్యూటీసీ టేబుల్ టాప్‌లో భారత్.. చివరి స్థానానికి పడిపోయిన పాకిస్థాన్



పాకిస్థాన్‌ను తొలి టెస్టులో ఓడించిన ఇంగ్లండ్‌కు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో పెద్ద మార్పు రాలేదు. గతంలో ఉన్న నాలుగో స్థానంలోనే ఇంగ్లండ్ ఇప్పుడూ కొనసాగుతోంది. అయితే, పర్సంటేజీని 42.19 నుంచి 45.59 వరకు పెంచుకోగలిగింది. మరోవైపు స్వదేశంలో మరో ఓటమిని చవిచూసిన పాకిస్థాన్ మాత్రం పాయింట్ల పట్టికలో చివరి స్థానానికి దిగజారింది. ఈ మ్యాచ్ ముందు వరకు 19.05 శాతంతో ఎనిమిదిలో ఉన్న పాక్.. సవరించిన గణాంకాల ప్రకారం 16.67 శాతంతో తొమ్మిదో ప్లేస్‌కు పడిపోయింది. టాప్ -3లో భారత్ (74.24), ఆస్ట్రేలియా (62.50), శ్రీలంక (55.56) ఉన్నాయి. వచ్చే ఏడాది మార్చి - ఏప్రిల్‌నాటికి తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు డబ్ల్యూటీసీ ఫైనల్‌లో తలపడతాయి.

**కేవలం రెండే టెస్టుల్లో విజయం..**

డబ్ల్యూటీసీ 2023-25 సీజన్‌లో పాకిస్థాన్ 8 మ్యాచ్‌లు ఆడింది. కేవలం రెండింట్లోనే విజయం సాధించింది. మిగతా ఆరూ ఓడిపోవడం గమనార్హం. మరోవైపు ఇంగ్లండ్ అన్ని జట్ల కంటే 17 టెస్టులు ఆడగా.. 9 మ్యాచుల్లో గెలిచింది. మరో ఏడింట్లో ఓడి, ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. బజ్‌బాల్ క్రికెట్‌తో ఫలితం తేలడమే లక్ష్యంగా గత కొన్నేళ్లుగా ఇంగ్లండ్ దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలో వరుసగా మ్యాచుల్లో గెలుస్తూ వస్తోన్న ఇంగ్లండ్ ఫైనల్‌కు చేరాలంటే మిగతా నాలుగు మ్యాచుల్లోనూ గెలవాల్సి ఉంది. అప్పుడు ఇతర జట్ల సమీకరణాలనుబట్టి టాప్-2లోకి వచ్చేందుకు వీలుంది. ఇప్పుడు పాక్‌తో మరొక టెస్టు.. ఆ తర్వాత న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. మరోవైపు భారత్‌కు 8 మ్యాచుల్లో 3, ఆసీస్‌కు ఏడు మ్యాచుల్లో 4 విజయాలు దక్కితే చాలు మరోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరతాయి.

**బౌలింగ్‌లో విఫలమయ్యాం: షాన్ మసూద్**

"తొలి ఇన్నింగ్స్‌లో 550కిపైగా పరుగులు బోర్డుపై ఉంచినప్పుడు.. బౌలర్లు పది వికెట్లు తీసి అండగా ఉండాల్సింది. కానీ, ప్రత్యర్థికి 220కిపైగా ఆధిక్యం ఇచ్చాం. కానీ, ఇంగ్లండ్ బౌలర్లు మాత్రం మా 20 వికెట్లను పడగొట్టగలిగారు. సొంతం పిచ్‌లపై ఉన్న అడ్వాంటేజ్‌ను మా బౌలర్లు సరిగ్గా వాడుకోలేకపోయారు. మున్ముందు జరిగే మ్యాచుల్లో వీటిపై మరింత దృష్టిపెడతాం" అని పాక్ కెప్టెన్ షాన్ మసూద్ వ్యాఖ్యానించాడు.

## మౌనంగా ఉన్నందుకు నన్ను క్షమించాలి..: తొలిసారి షకిబ్ అల్ హసన్ స్పందన



ఇటీవలే అంతర్జాతీయ టీ20, టెస్టులకు వీడ్కోలు పలికిన బంగ్లాదేశ్ క్రికెటర్ షకిబ్ అల్ హసన్ యూఎస్‌ఏకు వెళ్లిపోయాడు. భారత్ పర్యటన నుంచి నేరుగా అమెరికాకు చేరాడు. బంగ్లాలో అతడిపై హత్యాయత్నం కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఆ దేశంలో తలెత్తిన సంఘర్షణల నేపథ్యంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. దానికి కారణం షేక్ హసీనా ప్రభుత్వమేనని ఆ యువకుడి తండ్రి కేసు పెట్టాడు. హసీనా పార్టీ తరఫున ఎంపీగా గెలిచిన షకిబ్‌పైనా కేసు నమోదైంది. దీంతో అతడు స్వదేశానికి వెళ్లకుండా యూఎస్‌కి చేరాడు. కెనడాలో టీ20 లీగ్ ఆడేందుకు సిద్ధమవుతున్నట్లు క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. బంగ్లాలో చెలరేగిన పరిస్థితులపై తొలిసారి షకిబ్ స్పందించాడు. తాను నిశ్శబ్దంగా ఉన్నందుకు క్షమించాలని కోరాడు."దేశం కోసం ప్రాణాలు అర్పించిన విద్యార్థులకు నా సంతాపం తెలియజేస్తున్నా. దేశంలో తలెత్తిన సంఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన, క్షతగాత్రులైన వారికి సానుభూతి తెలియజేస్తున్నా. ఇష్టమైన వారిని కోల్పోయిన బాధను ఏ పరిహారమూ తీర్చలేదు. కుమారుడిని, సోదరుడిని నష్టపోయిన ప్రతిఒక్కరికీ తోడుండేందుకు ప్రయత్నిస్తా. ఇలాంటి సమయంలో నేను ఇన్నాళ్లు నిశ్శబ్దంగా ఉండటం చాలామందిని బాధించింది. వారి భావాలను అర్థం చేసుకోగలను. అందుకే, ప్రతిఒక్కరికీ పేరుపేరునా క్షమాపణలు చెబుతున్నా. నేను మీ స్థానంలో ఉన్నా సరే.. తీవ్ర నిరాశకు గురయ్యేవాడినే" అని అభిమానులను ఉద్దేశించి షకిబ్ ఓ లేఖ విడుదల చేశాడు.

**నా లక్ష్యం అభివృద్ధి చేయడమే..**


"క్రికెటర్‌గా రాణిస్తూనే రాజకీయాల్లోకి రావడం వెనక దేశాభివృద్ధిలో భాగం కావాలనేదే నా లక్ష్యం. మగుర - 1 నియోజకవర్గం దేశంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించా. నేను రాజకీయాల్లోకి అడుగుపెట్టేందుకు కారణం కూడా అదే. ఏదైనా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే పదవి వల్లే సాధ్యమవుతుందని భావించా. ఎప్పటికైనా సరే నన్ను బంగ్లాదేశ్ క్రికెటర్‌గానే గుర్తిస్తే చాలని అనుకుంటుంటా. నేను ఏ స్థాయిలో ఉన్నా సరే క్రికెట్‌కు నా మనసులో ప్రత్యేక స్థానం ఉంటుంది. నా చివరి మ్యాచ్ ఆడిన సమయంలో గొప్ప క్రికెటర్లతో కరచాలనం చేసే అవకాశం దక్కింది. నేను మంచిగా ఆడినప్పుడు ఆనందించిన కళ్లను చూశా. సరైన ప్రదర్శన ఇవ్వనప్పుడు ఏడ్చిన వారిని గమనించా" అని బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ వ్యాఖ్యానించాడు

## ఇక చరణ్ పండక్కే..




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' మూవీ స్టార్ట్ అయ్యి మూడేళ్లు అవుతుంది. శంకర్ లాంటి స్టార్ డైరెక్టర్ తో చరణ్ మూవీ చేస్తున్నాడనేసరికి ఈ చిత్రంపై ఆరంభంలో భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. అయితే శంకర్ గేమ్ చేంజర్ షూటింగ్ జరుగుతూ ఉండగానే ఇండియన్ 2 కూడా తిరిగి మొదలు పెట్టాడు. ఈ రెండు సినిమాలు షూటింగ్ ఒకదాటి తర్వాత ఒకటి చేస్తూ వచ్చారు. దీంతో మూవీ కంప్లీట్ కావడానికి మూడేళ్ళు పట్టింది. ఈ లోపు 'గేమ్ చేంజర్' సినిమాపై ఉన్న బజ్ మొత్తం తగ్గిపోయింది. ప్రస్తుతం ఈ సినిమాపై పబ్లిక్ అటెన్షన్ పెద్దగా లేదు. మెగా ఫ్యాన్స్ మాత్రమే ఈ సినిమాపై కొంత హోప్ పెట్టుకున్నారు. 'ఆర్ఆర్ఆర్' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ నుంచి పాన్ ఇండియా రేంజ్ లో 'గేమ్ చేంజర్' మూవీ వస్తూ ఉంది. ఈ నేపథ్యంలో చరణ్ మార్కెట్ పెరగాలంటే కచ్చితంగా ఈ మూవీతో సక్సెస్ అందుకోవాల్సిందే. ఈ సినిమాని డిసెంబర్ లో క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేస్తామని దిల్ రాజు ప్రకటించాడు. కాని ఇప్పటి వరకు సినిమాపై ఆశించిన స్థాయిలో హైప్ క్రియేట్ చేయలేకపోయారు. మూవీ నుంచి వచ్చిన రెండు సాంగ్స్ కూడా సినిమాకి పెద్దగా బూస్టింగ్ ఇవ్వలేదని చెప్పాలి. దసరాకి టీజర్ వస్తుందని ఆశించారు. అయితే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ లో బిజీగా ఉన్న గేమ్ చేంజర్ టీజర్ కట్ చేయలేదని టాక్. సాంగ్స్ మాత్రం రిలీజ్ చేసే ఛాన్స్ ఉందంట. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ మూవీ 2025 సంక్రాంతికి రిలీజ్ కాబోతోందనే మాట వినిపిస్తోంది. జనవరి 10న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారంట. నిజానికి మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' జనవరి 10న రిలీజ్ కావాల్సి ఉంది. అయితే 'గేమ్ చేంజర్' విజువల్ ఎఫెక్ట్స్ వర్క్ లేట్ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే 'విశ్వంభర' మూవీ సమ్మర్ కి వాయిదా పడిందని టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యం లోనే 'గేమ్ చేంజర్' ని దిల్ రాజు సంక్రాంతికి కన్ఫర్మ్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. జనవరి 9న యూఎస్ లో ప్రీమియర్స్ వేయబోతున్నారంట. తక్కువ బజ్ ఉన్న సినిమాలకి మంచి కలెక్షన్స్ రావాలంటే సంక్రాంతి సీజన్ బెస్ట్ అనే టాక్ నడుస్తోంది. అందుకే దిల్ రాజు కూడా గేమ్ చేంజర్ ని సంక్రాంతికి షిఫ్ట్ చేస్తున్నట్లు ఇండస్ట్రీలో చెప్పుకుంటున్నారు. అయితే దిల్ రాజు బ్యానర్ లో వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ కూడా ఫెస్టివల్ రిలీజ్ కన్ఫర్మ్ అయ్యింది. ఆ సినిమా రిలీజ్ విషయంలో దిల్ రాజు ఏమైనా తన నిర్ణయం మార్చుకుంటాడా అనేది వేచి చూడాలి.

## బుట్టబొమ్మలో భయంకరమైన మార్పులా?



ఫాం.. ఫేం లో ఉన్నంత కాలం బుట్టబొమ్మ పూజాహెగ్డే ఏ రేంజ్ లో సౌత్ ని అల్లాడించిందో చెప్పాల్సిన పనిలేదు. వరుసగా స్టార్ హీరోలందరితో పనిచేసింది. లాంచింగ్ బెడిసి కొట్టినా? అటుపై అన్నీ కలిసొచ్చాయి. దీంతో తెలుగు, తమిళ్ లో మంచి అవకాశాలు అందుకుంది. సరిగ్గా ఇదే సమయంలో అమ్మడిపై ఎన్నో ఆరోపణలు తెరపైకి వచ్చాయి. కోలీవుడ్ నిర్మాతలు బాహాటంగానే అమ్మడి తీరును తప్పుబట్టారు. అధికా పారితోషికం డిమాండ్ చేయడంతో పాటు అదనపు సిబ్బందిని సెట్స్ కి తీసుకొచ్చి తమకు భారంగా మారుతుందని ఆరోపించారు. తన వ్యక్తిగత ఛార్టెడ్ ఫ్లైట్ ఖర్చులు సైతం తమపై రుద్దుతుందని...ఇదే అన్యాయం అంటూ ఓపెన్ గానే మాట్లాడారు. అటుపై రాధేశ్యామ్ రిలీజ్ సమయంలో డేట్ల విషయంలో ఆసినిమానిర్మాతల్నికూడా ఇబ్బంది పెట్టిందని.. .ప్రచారానికి సైతం సరిగ్గా హాజరు కాలేదనే ఆరోపణలు ఎదుర్కుంది. ఆ తర్వాత అమ్మడు బాలీవుడ్ కి వెళ్లిపోయింది. అప్పటికి సౌత్లో మంచి ఫాంలోనే ఉంది. కానీ తన టార్గెట్ సౌత్ కాదు...బాలీవుడ్ అంటూ ఎక్కడ నుంచి వచ్చిందో అక్కడికి వెళ్లిపోయింది. కానీ అక్కడ కెరీర్ సంగతి చాలా తక్కువ సమయంలోనే అర్దమైంది. దీంతో మళ్లీ బ్యాక్ టూ పెవిలియన్‌అంటూ సౌత్ ఇండస్ట్రీకి వచ్చింది. ఇప్పటికే తెలుగులో రెండు సినిమాలు..తమిళ్ లో రెండు సినిమాలకు సైన్ చేసింది. అయితే తమిళ సినిమాలకు పారితోషికం విషయంలో మినహాయింపు ఇచ్చింద నే ప్రచారం జరుగుతోంది. మునుపటిలా పారితోషికం అధిక మొత్తంలో డిమాండ్ చేయకుండా నిర్మాతలకు సహకరిస్తుందిట. అంతేకాదు మిగతా విషయాలపట్ల అమ్మడు సానుకూల దృక్పదాన్నివ్యక్తం చేస్తుందిట. అంటే మొత్తానికి అమ్మడిలో మార్పులు మొదలైనట్లే కదా. ఇది ఏమాత్రం ఎవరూ ఊహించనది. అంతేగా రోజులన్నీ ఒకేలా ఉండవు. వెలుగు తర్వాత చీకటి వస్తుంది అన్నది కూడా మర్చిపోకూడదు అనే విషయాన్ని వంట పట్టించుకుంటే చాలు.

## నాని తెలివిగా తప్పించుకున్నాడా..?



మనం తీసుకునే కొన్ని మంచి నిర్ణయాలే మన కెరీర్ ను ఉన్నత స్థానంలో నిలబెడతాయి. అందుకే ఎల్లప్పుడూ సరైన నిర్ణయాలే తీసుకోవాలి.. లేకపోతే కెరీర్ అగాధంలోకి నెట్టివేయబడే పరిస్థితి వస్తుంది. టాలీవుడ్ లో రైట్ డెసిషన్స్ తీసుకుంటూ, కెరీర్ ను జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటున్న హీరోలలో నేచురల్ స్టార్ నాని ముందు వరుసలో ఉంటాడు. ఒకే ఇమేజ్ ఛట్రంలో ఇరుక్కుపోకుండా ఎప్పటికప్పుడు వైవిధ్యమైన సినిమాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. సినిమా సినిమాకూ తన మార్కెట్ ను పెంచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో అప్పుడప్పుడు తీసుకునే కొన్ని కఠినమైన నిర్ణయాలు ఆయన డెసిషన్ మేకింగ్ ను తెలియజేస్తాయి. దీనికి ఉదాహరణగా మనం 'వేట్టయన్' 'లాల్ సింగ్ చద్దా' లాంటి సినిమాలను చెప్పుకోవచ్చు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన 'వేట్టయన్' సినిమా నిన్న విడుదలైంది. 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞాన్ వేల్ తెరకెక్కించి ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, ఫహాద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, మంజు వారియర్ లాంటి స్టార్ క్యాస్టింగ్ నటించారు. నిజానికి ఈ మూవీలో హీరో నాని నటించాల్సింది. రజనీ, అమితాబ్ లు కథ ఓకే చేసిన తర్వాత కీలకమైన పాత్రల కోసం మేకర్స్ ముందుగా నానీని సంప్రదించారని అప్పట్లో వార్తలు వచ్చాయి. కథను కూడా వినిపించారని, ఫాఫా పోషించిన ఇంఫార్మర్ పాత్ర లేదా నెగిటివ్ షేడ్స్ ఉన్న రానా పాత్ర రెండింట్లో ఒకటి ఆఫర్ చేశారని అనుకున్నారు. కానీ నాని దాన్ని సున్నితంగా తిరస్కరించారట. రజినీకాంత్, అమితాబ్ బచ్చన్ లాంటి లెజండరీ యాక్టర్స్.. నేషనల్ ఫిలిం అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ కాంబోలో రూపొందే సినిమాను రిజెక్ట్ చేయడానికి ఏ నటుడైనా ఆలోచిస్తారు. కానీ నాని మాత్రం అన్నీ అలోచించి తన ఇమేజ్, మార్కెట్ లెక్కలు వేసుకొని 'వేట్టయన్' ప్రాజెక్ట్ ను రిజెక్ట్ చేశారు. నిన్న సినిమా చూసిన ఆడియన్స్ అతను సరైన నిర్ణయమే తీసుకున్నాడని అంటున్నారు. పాన్ ఇండియా మార్కెట్ పరంగా నాని ఈ చిత్రానికి హెల్ప్ అయ్యేవాడే కానీ, నాని కెరీర్ కు మాత్రం ఈ సినిమా ఏమాత్రం హెల్ప్ అయ్యేదికాదని కామెంట్స్ చేస్తున్నారు. 'వేట్టయన్' సినిమాలో ఫహాద్ ఫాజిల్, రానా దగ్గుబాటి పాత్రలకు మంచి పేరే వస్తోంది. దర్శకుడు ఆ రెండు పాత్రల్లో ఒకదాని కోసం నానీని సంప్రదించారో లేదో అధికారికంగా తెలియదు కానీ, ఆ క్యారెక్టర్స్ నానికి పెద్దగా ఉపయోగపడేవి కాదనే అభిప్రాయాలు ఆడియన్స్ నుంచి వస్తున్నాయి. కాబట్టి నేచురల్ స్టార్ సరైన నిర్ణయమే తీసుకున్నాడని అనుకోవచ్చు. ఇంతకముందు 'లాల్ సింగ్ చద్దా' సినిమా విషయంలోనూ ఇలాంటి నిర్ణయమే తీసుకున్నాడు. అక్కినేని నాగచైతన్య పోషించిన బాల పాత్ర కోసం అమీర్ ఖాన్ ముందుగా నానీనే సంప్రదించారు. కానీ బాలీవుడ్ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా మారడంతో నాని తెలివిగా తప్పించుకున్నాడని అందరూ అనుకున్నారు. మళ్ళీ ఇప్పుడు మరోసారి నాని డెసిషన్ మేకింగ్ చర్చల్లోకి వచ్చింది. ఇకపోతే 'దసరా', 'హాయ్ నాన్న', 'సరిపోదా శనివారం' సినిమాలతో హ్యాట్రిక్ విజయాలు సాధించారు నాని. ఈ ఉత్సాహంతో ప్రస్తుతం శైలేష్ కొలను దర్శకత్వంలో తన హోమ్ బ్యానర్ లో 'హిట్ 3: ది థర్డ్ కేస్' మూవీలో నటిస్తున్నారు. విజయదశమి సందర్భంగా శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ లో తన రెండో చిత్రాన్ని ప్రారంభించడానికి రెడీ అవుతున్నారు.

## అందాల నభా దేవి సొగసు చూడ తరమా!



సుధీర్ బాబు హీరోగా నటించిన 'నన్ను దోచుకుందువటే' సినిమాతో 2018లో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ముద్దుగుమ్మ నభా నటేష్. మొదటి సినిమాతోనే అందంతో పాటు నటిగా మంచి మార్కులు సొంతం చేసుకుంది. చలాకీ అమ్మాయి, క్యూట్ పక్కిటి అమ్మాయి అనే ట్యాగ్ ను సొంతం చేసుకున్న నభా నటేష్ వరుసగా పలు తెలుగు సినిమాల్లో నటించింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఈమె పోషించిన పాత్ర చాందిని పాత్రను ప్రేక్షకులు ఓన్ చేసుకుని భలే ఉందంటూ ప్రశంసలు కురిపించారు. ఆ సినిమా తర్వాత టాలీవుడ్‌లో బిజీ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ కరోన మొత్తం మార్చేసింది. కరోనా కారణంగా ఒకటి రెండు ఆఫర్లు చేతి వరకు వచ్చి క్యాన్సల్ అయ్యాయి. అయినా పట్టు వదలకుండా వరుసగా సినిమాలు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. తాజాగా డార్లింగ్ అనే వెబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నభా నటేష్ మరోసారి తన నటనతో మెప్పించింది. అందులో విభిన్నమైన పాత్రను పోషించి నటనకు ఆస్కారం ఉండటంతో దుమ్ము రేపింది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈమె రెగ్యులర్ గా సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా మరోసారి అందమైన ఫోటోలు షేర్ చేసింది. ఈసారి నభా నటేష్ షేర్ చేసిన ఫోటోలు ప్రత్యేకంగా నిలిచాయి. ఒక దేవ కన్య, దేవి రూపంలో అలంకరించుకుని, విభిన్నమైన చీర కట్టులో కనిపించడం ద్వారా నభా నటేష్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్న నభా నటేష్ కి టాలీవుడ్ తో పాటు ఇతర భాషల్లోనూ ఆఫర్లు తగినంతగా రావడం లేదు అంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా నభా అందాల ఆరబోత ఫోటోలు కాకుండా సినిమాల్లో ఆమె అందం, నటన చూసే అవకాశం దక్కాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తాజా ఫోటో షూట్ లో నభా నటేష్ నడుము అందం చూపిస్తూ, కేరళ సాంప్రదాయ వస్త్రాల్లో కనిపించడంతో పాటు, ముక్కుకు అందమైన ముక్కెర, లూజ్ హెయిర్ తో పూలు ధరించి నభా షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్న నభా నటేష్ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ముందు ముందు ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు మరిన్ని రానున్నాయి. అయినా ఈ ఫోటోలు మాత్రం చాలా స్పెషల్ అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తూ లైక్ చేస్తూ షేర్ చేస్తున్నారు. నభా ప్రస్తుతం స్వయంభూ అనే సినిమాలో నటిస్తూ ఉంది. ఆ సినిమాకు సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడి అయ్యే అవకాశం ఉంది.

## పుష్ప 2.. ఇది నిజమైతే కిక్కే కిక్కు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'పుష్ప: ది రూల్' ఇప్పటికే అభిమానుల్లో విపరీతమైన అంచనాలు పెంచేసింది. ఎప్పుడో ఆగస్టు 15న రిలీజ్ కావాల్సిన ఈ సినిమా అనేక కారణాల వలన డిసెంబర్ 6కి జంప్ అయ్యింది, అయినప్పటికీ మళ్ళీ పలు కారణాలతో విడుదల తేదీ వాయిదా పడే ప్రమాదం ఉందని టాక్ వచ్చింది. కానీ అందులో నిజం లేదని మైత్రి వారు ఎదో ఒక అప్డేట్ తో డిసెంబర్ 6కి రావడం పక్కా అని ఒక క్లారిటీ ఇస్తున్నారు. ఇక తాజా సమాచారం ప్రకారం మరో కిక్కిచ్చే విషయం ఏమిటంటే.. డిసెంబర్ 5ని చిత్ర యూనిట్ విడుదల తేదీగా లాక్ చేసిందని తెలుస్తోంది. ఆ వివరాల్లోకి వెళితే. దేశ వ్యాప్తంగా భారీగా అభిమానులను సంపాదించుకున్న ఈ ఫ్రాంచైజీ, ఇప్పుడు రెండో భాగం మీద భారీ అంచనాలు పెంచుకుంది. సినిమా అన్ని ప్రధాన భాషల్లో విడుదల కానుంది, అందులో కూడా పాన్ ఇండియా లెవెల్‌లో ఈ చిత్రం బాక్సాఫీస్ రికార్డులను సెట్ చేయడానికి సిద్ధంగా ఉందని చెప్పవచ్చు. ఇక డిసెంబర్ 4న యూఎస్‌ఏలో ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అంటే డిసెంబర్ 5న ఇండియాలో రిలీజ్ అవుతుందని అర్థమవుతుంది. ఈ విడుదల డేట్ వలన మరే పెద్ద చిత్రాల పోటీ ఉండకుండా, పుష్పకు ప్రీమియర్ లార్జ్ ఫార్మాట్ %లూఖీ% ప్రదర్శనలతో మంచి వసూళ్లు వచ్చే అవకాశముంది. ప్రత్యేకంగా క్రిస్మస్ సీజన్ ముందు దాదాపు రెండు వారాలపాటు సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించేలా ఉండబోతోంది. ఇప్పటికే పుష్ప ఫ్రాంచైజీకి భారీ ఫ్యాన్ బేస్ ఉన్న కారణంగా, ఈ సినిమాకు సంబంధించిన పాటలు కూడా ట్రెండింగ్‌లో ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com